



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 03-11-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 47 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# విద్యార్థుల చదువులు ఆనందంగా సాగాలి

## విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావొద్దు

## ఉన్నత విద్యా విధానంపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి: ఉన్నత విద్యపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఉన్నత విద్య పరంగా ఇప్పటి వరకూ చేపట్టిన సంస్కరణలు, వాటి ప్రగతిని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సమావేశానికి విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ నీలం సాహ్ని, ఉన్నత విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సతీష్ చంద్ర, పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ బి.రాజశేఖర్, సీఎం ముఖ్య సలహాదారు అజేయ కల్లం, ఏపీహెచ్‌ఈఆర్ఎంసీ ఛైర్‌పర్సన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య, ఏపీఎస్‌సీహెచ్‌ఈ ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, సీసీఈ స్పెషల్ కమిషనర్ ఎం.ఎం.నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు.

**ఆన్‌లైన్ క్లాసులు**

ఉన్నత విద్య పరంగా ఇప్పటి వరకూ చేపట్టిన సంస్కరణలు, వాటి ప్రగతిని సీఎంకు అధికారులు వివరించారు. ఈ విద్యా సంవత్సరంలో క్లాసులు ప్రారంభం, తీసుకుంటున్న చర్యలను సీఎంకు నివేదించారు. కోవిడ్ కాలంలో ఎనీటైం, ఎనీవేర్ లెర్నింగ్ పద్ధతిలో 5 లక్షల ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించామని తెలిపిన అధికారులు దీనిని ఇంటర్నెట్‌తో అనుసంధానం చేసి మరింత మందికి అందుబాటులోకి తీసుకురావడానికి ఆలోచనలు చేయాలన్న సీఎం జగన్ సూచించారు.

**విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావొద్దు**

కోవిడ్ కారణంగా వృథా అయిన కాలాన్ని కవర్ చేసే ఉద్దేశంతో విద్యార్థులపై ఒత్తిడి తీసుకు రావొద్దు. విద్య అన్నది వికాసానికి దారి తీయాలే తప్ప ఒత్తిడితో సతమతం అయ్యే పరిస్థితి తీసుకురావద్దు. చదువులు ఆనందంగా సాగాలి కాని, ఒత్తిళ్ల మధ్య ఉండకూడదు. కేంద్ర ప్రభుత్వం, యూజీసీ మార్గదర్శకాలను కూడా పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకోవాలి.

ఈ విద్యా సంవత్సరంలో వసతి దీవెన, విద్యాదీవెన పథకాల అమలుకు ప్రణాళిక వేసుకోవాలి.

**యూనివర్సిటీలు, ప్రమాణాలు**

ప్రైవేటు యూనివర్సిటీల్లో ప్రమాణాలపై సమావేశంలో చర్చించారు. లైసెన్సింగ్ విధానం, రెగ్యులేషన్ పటిష్టంగా ఉండడంపై సమావేశంలో చర్చకు వచ్చింది. మెరుగైన మౌలిక సదుపాయాలు, బోధన ఉంటుందనే ఉద్దేశంతోనే ఎవరైనా ప్రైవేటుసంస్థలకు వెళ్తారు. అలాంటి సందర్భాల్లో ఆయా సంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు, మెరుగైన ప్రమాణాలు ఉన్నాయా? లేవా? అన్నది పరిశీలన చేయాలి. ప్రైవేటు కాలేజీల్లో నాణ్యతా ప్రమాణాలు, ఉండాల్సిన సిబ్బంది లేకపోతే గట్టి చర్యలు తీసుకోవాలి. 50 శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద, మిగిలిన 50 శాతం సీట్లు కాలేజ్ కోటా కింద ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల ప్రకారం కన్వీనర్ కోటాలో పేద పిల్లలకు సీట్లు వస్తాయని, వారికి ప్రభుత్వమే ఫీజు రియింబర్స్‌మెంట్

తరువాయి 2లో..

## పోలవరం బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే



అనంతపురం : పోలవరం జాతీయ ప్రాజెక్ట్ అని, దాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి బొత్స సత్యానారాయణ మరోసారి స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు ప్రత్యేక హెూదాను తాకట్టుపెట్టి ప్యాకేజీకి అంగీకరించారని ఆయన అన్నారు. పోలవరంపై చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని మంత్రి బొత్స తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఆయన సోమవారం రోజున మీడియాతో మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా పోలవరం పూర్తి చేసి తీరుతామని అన్నారు. ప్రతి విషయాన్ని వక్రీకరించడం చంద్రబాబుకు అలవాటేనని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలతో బకాయిపెట్టిన 2300 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విడుదల చేశారని మంత్రి బొత్స ఈ సందర్భంగా గుర్తు చేశారు. టీడీపీ రైతు ద్రోహి అని ఆయన మండిపడ్డారు.

కోవిడ్ పేరుతో దోపిడీ చేసే ప్రైవేట్ ఆస్పత్రులపై కఠిన చర్యలు తప్పవని బొత్స హెచ్చరించారు. రోగులను ఇబ్బందులు పెట్టే ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ అనుమతులు రద్దు చేస్తామన్నారు. హంద్రీనీవా నీటి పంపకాలపై స్పష్టమైన ప్రణాళికలు ఉన్నాయని, చెరువులు, ఆయకట్టుకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయ లోపం ఉండకూడదని మంత్రి బొత్స సూచించారు.

# ఆన్‌లైన్ ఇంటర్ అడ్మిషన్లపై హైకోర్టు స్టే



అమరావతి: ఏపీలో ఇంటర్ ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో ఏ నిబంధనల ప్రకారం ముందుకెళ్తున్నారని విద్యాశాఖను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆన్‌లైన్ అడ్మిషన్ల విషయంలో దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఆన్‌లైన్ అడ్మిషన్ల వల్ల విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం పడే అవకాశముందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు.

అడ్మిషన్ల సమయంలో విద్యార్థికి కౌన్సెలింగ్ ఇచ్చి ఏ గ్రూపులో ఆసక్తి ఉందో తెలుసుకుని సీటు కేటాయిస్తారని.. ఆన్‌లైన్ అడ్మిషన్ వల్ల విద్యార్థి సరైన గ్రూపును ఎంచుకోలేడనే అభిప్రాయాన్ని కోర్టుకు తెలిపారు. దీనిపై పూర్తి సమాచారం అందించేందుకు సమయం ఇవ్వాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరారు. దీంతో హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 10కి వాయిదా వేస్తూ అప్పటి వరకు స్టే విధించింది. ఈలోపు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

# అంచనాలను పరిగణించాలి

## ఏపీ ఈఎన్‌సీ నారాయణరెడ్డి

హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టుపై రివైజ్డ్ కాస్ట్ కమిటీ ఆమోదించిన అంచనా వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ప్రాజెక్టు అథారిటీని కోరామని ఏపీ ఈఎన్‌సీ నారాయణరెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మాట్లాడారు. తాము చేసిన విజ్ఞప్తిపై అథారిటీ సానుకూలంగా స్పందించిందని చెప్పారు. ముంపుపై అధ్యయనం ముగిసిన అధ్యాయమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రాజెక్టులో నీరు నిల్వ చేసినపుడు సమస్యలు వస్తే అప్పుడు పరిశీలిస్తామని చెప్పారు.

**పూర్తి నిధులు ఇవ్వకపోతే 13 జిల్లాల్లో నిరసనలు**

పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాల ప్రతినిధులు కలిశారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, చలసాని శ్రీనివాస్ తదితరులు సమావేశమయ్యారు. అనంతరం నేతలు మీడియాతో మాట్లాడారు. విభజన చట్టం ప్రకారం పోలవరం నిర్మాణం చేపడతామని కేంద్రం తెలిపిందని.. 2013-14 అంచనాల ప్రకారం నిధులు ఇస్తామని చెప్పడంతో ఏపీ ప్రజలపై పిడుగు పడినట్లయిందని వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. పూర్తి నిధులు ఇవ్వకపోతే 13 జిల్లాల్లో పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తుతాయని ఆయన హెచ్చరించారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ పోలవరం జాతీయ ప్రాజెక్టు కనుక నిధుల మొత్తాన్ని కేంద్రమే భరించాలన్నారు. ఏపీలో అన్ని పక్షాలు ఏకమై ఢిల్లీపై ఒత్తిడి పెంచాలని అభిప్రాయపడ్డారు. సీఎం జగన్ వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.

## నిందితుడిపై చట్టపరంగా

# కఠినంగా వ్యవహరిస్తాం

- దిశా చట్టం ప్రకారం 7 రోజులలో దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీటు వేస్తాం
- వరలక్ష్మి కుటుంబానికి రక్షణ కల్పిస్తాం
- రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందజేత

**హెూం మంత్రి మేకతోటి సుచరిత**



**గాజువాక:** : దిశా చట్టం చేసిన తరువాత జరిగిన 390 ఘటనలలో 7రోజులలో దర్యాప్తు పూర్తి చేసామని , 108 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని రాష్ట్ర హెూంమంత్రి మేకతోటి సుచరిత అన్నారు. గాజువాక మండలం చినగంట్యాడ గ్రామం సుందరయ్య కాలనీలో ప్రేమోన్మాది చేతిలో మరణించిన వరలక్ష్మి కుటుంబాన్ని సోమవారం నాడు ఉన్నతాధికారులతో కలసి మంత్రి పరామర్శించారు. రూ. 10 లక్షల ఆర్థిక సహాయం చెక్కును వరలక్ష్మి తల్లిదండ్రులు పద్మ ప్రియ, పి.సత్య గురునాథ్ లకు హెూంమంత్రి, జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ , గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అందించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా పరిగణించి తక్షణం వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని ఆదేశించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మహిళల భద్రత కోసం తీసుకువచ్చిన దిశా చట్టం స్ఫూర్తితో 7రోజులలో దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ వేస్తామని అన్నారు. నిందితునికి కఠిన శిక్ష పడేలా చర్యలు చేపడతామని, నిందితుని తండ్రి ఇతర కుటుంబ సభ్యుల పై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

చిత్తూరులో చిన్నారి బాలికను అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో నిందితునికి 7 నెలలలోనే ఉరిశిక్ష ఖరారు అయిందని తెలిపారు. విజయవాడలో చిన్నారి పాపను

తరువాయి 2లో..



# వరలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన బీజేపి రాష్ట్ర నాయకులు ప్రేమకుమారి



గాజువాక : నియోజకవర్గం శ్రీ నగర్ కాలనీలో ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురైన వరలక్ష్మి కుటుంబాన్ని రాష్ట్ర బీజేపీ నాయకురాలు జి. ప్రేమకుమారి పరామర్శించారు. సోమవారం వరలక్ష్మి ఇంటికి వెళ్లి వాళ్ల తల్లిదండ్రులను ప్రేమకుమారి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హత్యకు పాల్పడిన అఖిల్ సాయిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకొని,తగిన న్యాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రేమకుమారి వెంట వార్డ్ మహిళమోర్చా అధ్యక్షురాలు రోహిణి,బీజేపీ మహిళ నేత భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించాలి

## సమాజానికి వారి నిస్వార్థ సేవలు అమోఘం

**ఐ.ఎం.అహమ్మద్**



అక్కయ్యపాలెం : విశాఖ లో ఉన్న తౌహీద్ ఎడ్యుకేషనల్ మరియు వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్ర మాలు హర్షణీయమని,మానవత విలువలు, మత సామరస్యం, సమాజ సేవలో మత సంస్థలు,ధార్మిక సంస్థలు ప్రజలను చైతన్య వంతంచేయలని న్యాయవాది,వెల్ఫర్ పార్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఐ ఎం అహమ్మద్ పిలుపునిచ్చారు. తౌహీద్ ఎడ్యుకేషనల్ వెల్ఫర్ సొసైటీ సభ్యు ఉచితంగా 6 సీలింగ్ ఫ్యాన్ లు,పెయింటింగ్ సామగ్రి, దాదాపు 15వేల రూపాయల విలువైన వస్తువులను తన సొంత నిధులతో న్యాయవాదీ వెల్ఫర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఐ ఎం అహమ్మద్ స్వయంగా సోమవారం ఉదయం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన ముందుగా దైవ నామ సంకల్పంతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ధార్మిక మతపరమైన కార్యక్రమాలు కె కాకుండా మసీదులకు, విద్యావ్యాప్తికి, సమాజాహిత కార్యక్రమాలకు, వయోజనవిద్య, అదేవిధంగా వైద్య శిబిరాలు గా మసీదులను ఉపయోగించుకోవడం ద్వారా ఆదర్శవంతమైన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేయవచ్చునని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా తన వంతు సహాయం చేయడానికి తాను ఎప్పుడూ సిద్ధమేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో రహంతుల్లా, ఇబ్రహీమ్, డా.యసీన్ ఖాన్,బసీర్, తౌహీద్ సంస్థ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ స్కాలర్‌షిప్‌ల గడువు 30 వరకు పొడిగింపు

## -జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అన్నపూర్ణమ్మ

శ్రీకాకుళం : జిల్లాలోని మైనారిటీ విద్యార్ధులకు ప్రీమెట్రిక్, పోస్టు మెట్రిక్, మెరిట్ కం మీన్స్ జాతీయ స్కాలర్ షిప్ ల దరఖాస్తుల స్వీకరణ గడువును నవంబర్ 30వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యం.అన్నపూర్ణమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసారు. జిల్లాలోని మైనారిటీలకు చెందిన ( ముస్లింలు, క్రిస్టియన్లు, జైనులు, బుద్ధులు, పార్శీకులు, సిక్కులు ) విద్యార్ధులు ఈ ఏడాది జాతీయ స్కాలర్ షిప్ కోసం అక్టోబర్ 31లోగా దరఖాస్తులను సమర్పించాలని గడువు విదించిన సంగతి అందరికి విదితమే. అయితే కరోనా నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలు నవంబర్ మాసం నుండి ప్రారంభం కానున్నందున జాతీయ స్కాలర్ షిప్ కోసం దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ఆమె ఆ ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని మైనారిటీలకు చెందిన విద్యార్ధులు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

**మొదటి పేజీ తరువాయి**

# విద్యార్థుల చదువులు ఆనందంగా సాగాలి

కింద ఫీజులు చెల్లిస్తుంది.

ఈ ప్రైవేటు యూనివర్శిటీలకు నిర్వహిస్తున్న కోర్సుల ప్రకారం ఎన్‌బీఏ, ఎన్ఏసీ (న్యాక్) గుర్తింపు కూడా ఉండాలని సమావేశంలో నిర్ణయించారు.

**ప్రతిష్టాత్మకంగా విద్యా సంస్థలు**

ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి, ఐఐఎం విశాఖ, ఎన్ఐటీ తాడేపల్లి గూడెంలో పనుల ప్రగతిని అధికారులు వివరించారు. ఆయా సంస్థలకు వెళ్లే రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్ కనెక్షన్ వంటి వాటిలో సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అనంతపురం సెంట్రల్ వర్శిటీ పనుల తీరును సీఎంకు అధికారులు వివరించారు. పనులు ముందుగా సాగేలా చర్యలు తీసుకోవాలి.

ట్రైబల్ యూనివర్శిటీపై దృష్టి సారించాలి.

కోర్సుల ఇంటిగ్రేషన్

- పాలిటెక్నిక్ కోర్సుల్లో కొత్త కోర్సులను తీసుకురావాలి.
- ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులపై దృష్టి పెట్టాలి.
- కోర్సుల ఇంటిగ్రేషన్ ఉండాలి.
- ఇంజినీరింగ్ కోర్సులతోపాటు వెటర్నరీ, అగ్రికల్చర్ కోర్సులను అవసరాలకు అనుగుణంగా ఇంటిగ్రేషన్ చేసేలా మార్గదర్శక ప్రణాళిక తయారు చేయాలి.
- ఉద్యోగాల కల్పనా కేంద్రాలుగా పాలిటెక్నిక్ కాలేజీలను తీర్చిదిద్దాలి.
- దేశంలో, ప్రపంచంలో వస్తున్న కొత్త కోర్సులను స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చి వాటిని ఈ కాలేజీల్లో ప్రవేశపెట్టాలి.

**స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు**

- నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక కాలేజీ (స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్) పెడుతున్నాం.
- దివరకే పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ లాంటి కోర్సులు పూర్తి చేసిన వాళ్ల ప్రతిభకు అక్కడ మరింత మెరుగులు పెడతారు.
- అలాగే చిన్న చిన్న పనులు నేర్పించడానికి కూడా కోర్సులు ప్రవేశపెడతారు. (బీసీలంతా వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటారు: జయరాం)

**కెపాసిటీ బిల్డింగ్ కాంప్లెక్స్‌లు**

- సామర్థ్యాన్ని పెంచేలా ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో కెపాసిటీ బిల్డింగ్ కాంప్లెక్స్‌ను తీసుకురావాలి.
- టీచర్లు మొదలు సచివాలయాల ఉద్యోగుల వరకు అందరిలో నైపుణ్యాలను పెంచేలా అవి ఉపయోగపడతాయి.
- శిక్షణ కేంద్రాలుగా కూడా ఆ కాంప్లెక్స్‌లు పని చేస్తాయి.
- జిల్లాల్లో మంచి సదుపాయాలున్న కాలేజీలను, ఇతర ప్రభుత్వ శిక్షణా కేంద్రాలను ఈ కెపాసిటీ బిల్డింగ్ కోసం వాడుకునే అవకాశాలను పరిశీలించాలి.
- సామర్థ్యాన్ని పెంచడంలో ఐఐటీల భాగస్వామ్యం కూడా తీసుకోవాలి.

# జీవో మార్పు పేర పంచగ్రామా భూసమస్యను జాప్యం చేయొద్దు..



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం పంచగ్రామాల భూసమస్యపై గతంలో 25.07.2019న జిఓ నెం 794 ద్వారా వేసిన కమిటీకి అదనంగా మరో ముగ్గురు సంభ్యుల ను కలుపుతూ ఈ నెల 29న జిఓ నెం 854 జారీ చేసింది. గత కమిటీ వేసి సంవత్సరం గడిచినా నేటికీ సమస్య పరిష్కారానికి ఏ చర్యా సూచించలేదు. ఇప్పుడు కొత్తగా ముగ్గురిని కలపడం వ్లల్ల ఏమిటి ప్రభుత్వం ఆశిస్తోందో అర్ధంకాని అంశమే. ఈ జిఓ లోని రెండు అంశ పరిశీలిస్తే అసు ప్రభుత్వానికి ఈ సమస్యపై అవగాహన ఉందా అనే సందేహం కగక మానదు. జీవో మార్పు పేర పంచగ్రామా భూసమస్యని రాష్ట్రప్రభుత్వం జాప్యం చేస్తున్నట్లు తొస్తున్నది. అధికారం లోకి వచ్చిన100రోజుల్లో ఈసమస్యని పరిష్కరిస్తామని వాగ్దానం చేశారు. దీనికి ప్రభుత్వం కట్టుబడి లేదు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజల పై దాడులు ఆపాలి. నిర్మాణాకి, భూముల రేజిస్ట్రేషన్స్ కి అనుమతులు ఇవ్వాలని సీపీఎం డిమాండ్ చేస్తున్నది.

ఒకటి సింహాచలం దేవస్థానం భూములో ఆక్రమణ క్రమబద్దీకరణకై ఈ జిఓ లు జారీ చేసినట్లు పేర్కొన్నారు. 1996,97లో గత ప్రభుత్వం దేవస్థానికి ఇచ్చిన పట్టాలు తప్ప ఈ భూములన్నీ దేవస్థానానివని ఎవరూ, ఎక్కడా చెప్పలేదు. సరికదా విశాఖ ఆర్ డి ఓ గారు 268/2002 తేదీ03.04.2010 లోని తన ఆర్డర్ లోనూ, హై కోర్టు ఆదేశానుసారం 2014 లో జిల్లా జాయంటు కలక్టరు గారు కన్వీనరుగా ఏర్పడ్డ ముగ్గురు సభ్యులు అధికారు కమిటీ రిపోర్టులోనూ ఈ పట్టాలు సక్రమం కాదని పేర్కొంటూ, ఈ భూముపై సమగ్ర సర్వే జరపాలని సూచించారు. అయితే గత ప్రభుత్వం వీటిపై ఏ చర్యా తీసుకోలేదు. అందువల్లే సమస్య పరిష్కారం కాలేదు. దేవస్థానం ప్రతివాదిగా, హైకోర్టులో అనేక కేసు పెండిరగులో ఉన్నాయి. డిప్యూటీ తహాల్సీదార్ ( ఇనామ్స్) కు భూ హక్కుపై తమ వద్ద ఉన్న ఆధారాలు దేవస్థానంతో సహా కక్షిదారులందరూ సమర్పించాలని హై కోర్టు ఆదేశించింది. దీనిపై అనేక మంది ప్రజు, సంఘాలు ఆధారాలు సమర్పించారు కానీ, దేవస్థానం ఇప్పటి వరకు ఏ ఆధారాలు ఇవ్వలేదు. రెండవది ఇటువంటి కక్షిదారుగా ఉన్న దేవస్థానం ఇ ఓ ను ఈ కమిటీకి కన్వీనరుగా నియమించడం ఏ రకంగాను సహేతుకం కాదు.అలాంటప్పుడు ఈ భూమును సింహాచలం దేవస్థానం భూములని జిఓ లో ఎలా పేర్కొంటారు? హక్కుదారుల ను ఆక్రమణదారులని ఎలా ముద్ర వేస్తారు? కమిటీ కన్వీనర్ గా దేవస్థానం ఈవో ను తొలిగించండి. ప్రజపై దాడు ఆపాలని సీపీఎం డిమాండ్ చేస్తున్నది.

# నిండుతుడిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తాం



అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటనలో 4 నెలలలో నిందితునికి ఉరిశిక్ష పడిందని అన్నారు. 3,4 సంవత్సరాల వయస్సు గల చిన్న పిల్లలపై కూడా అత్యాచార ఘటనలు జరుగుతున్నాయని, తెలిసిన వాళ్లే ఈ విధంగా పూనుకోవడం సభ్య సమాజం తలదించుకోవలసిన పరిస్థితి అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా వుండడానికి పౌరులు కూడా తమ వంతు బాధ్యత తీసుకోవాలని కోరారు సమాజంలో మార్పులు వస్తున్న క్రమంలో, ఆడా మగా సమానమని స్నేహ భావంతో మెలుగుతున్నప్పుడు, కొంతమంది ఈ విధమైన ఉన్మాధ చర్యలకు పూనుకోవడం బాధాకరమని అన్నారు.యుక్త వయస్సు వచ్చిన పిల్లలకు తల్లిదండ్రులు భద్రత గురించి తెలియజేయాలని కోరారు. పాఠశాల స్థాయిలోనే మగపిల్లలకు ఆడపిల్లలతో ఏ విధంగా ప్రవర్తించాలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత వుందని అన్నారు. చట్టాలపై మగ పిల్లలకు ఆడ పిల్లలకు అవగాహన కలిగించడానికి తగు చర్యలు చేపడతామన్నారు.ప్రతి విద్యార్థిని దిశ యాప్, ఎ.పి.పోలీస్ యాప్ డౌన్ లోడ్ చేసుకునేలా ప్రత్యేక డ్రైవ్ చేపడతామని చెప్పారు.

యుక్త వయస్సు వచ్చిన ఆడ పిల్లలు బయటకు వెళ్లినప్పుడు ఎవరైనా అల్లరి పెడితే, ఇబ్బందికర పరిస్థితులకు గురి చేస్తే తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఇలాంటి సంఘటనలలో పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు ఇచ్చినప్పుడు కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాంటి వారికి కౌన్సిలింగ్ ఇప్పించి మళ్లీ వాటికి పూనుకోకుండా హెచ్చరించ వలసిన అవసరం వుందన్నారు. జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ బాధిత కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పి ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

హోంమంత్రి సుచరితతో పాటు జిల్లా కలక్టరు వి. వినయ్ చంద్,దిశ స్పెషల్ ఆఫీసర్ కృత్తికా శుక్లా, దీపికా పాటిల్, డీసీపీ ఐశ్వర్య రాస్తోగి, ఇతర పోలీస్ అధికారులు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైకాపా ఉత్తరాంధ్ర కో-ఆర్టినేటర్ వరుదు కళ్యాణి, ఉన్నారు.

నియోజకవర్గ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి,76వ వార్డు వైఎస్సార్ సీపీ అభ్యర్థి దొడ్డి రమణ,66వార్డు వైఎస్సార్ సీపీ అభ్యర్థి మహమ్మద్ ఇమ్రాన్, గాజువాక మహిళ నాయకులు 67వార్డు కార్పొరేట్ అభ్యర్థి పల్లా చిన్న తల్లి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్ట్ పూడి పరదేశి, నక్క వెంకటరమణ, ఓల్లేటి నూకరాజు, పాము రాము శాస్త్రి,ములకపల్లి వెంకటేష్, బొత్స వాసు, కటికల కల్పన, మంత్రి మంజుల, కంచర్ల శ్రీదేవి, పూడి శాంతి, ఇసక పట్ల మేరా, షేక్ ముంతాజ్ తదితరులు హాజరయ్యారు.

# ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## - హోం మంత్రికి వినతి పత్రం సమర్పించిన దళిత హక్కుల పోరాట సమితి సభ్యులు



విశాఖపట్నం: దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు హోమ్ శాఖమాత్యులు మేకతోటి సూచరిత ని దళితుల పై దాడులు అరకట్టటానికి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ అన్ని జిల్లాల్లో ఏర్పాటు, వాటిసక్రమ నిర్వహణ కోసం మరియు ప్రతీ జిల్లాలో నోడల్ అధికారుల నియామకం గూర్చి విజ్ఞప్తి చేస్తూ మంత్రివర్యులకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. జస్టిస్ పున్నయ్య కమీషన్ సిపార్సులు, ఎస్.సి, ఎస్.టి అత్యాచారాల నిరోధక చట్టం, 1989, 2015 ను పటిష్టంగా అమలుచేయడం ద్వారా దాడులను మరింత సమర్ధవంతంగా నిరోధించాలని,

ఐపీసీ 324-329 3(1)(15) ప్రకారం దాడి జరిగిన వెంటనే 60000 నష్టపరిహారం. సాంఘిక బహిష్కరణ ఐపీసీ, 504, 3(1)(15) ప్రకారం 3 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీతో పాటు, సాధారణ పరిస్థితులు నెలకొనే వరకూ పనికల్పించటం, ఇంకా అత్యాచారం, హత్య, భూ ఆక్రమణ, అవమానించడం లాంటి అనేక అన్యాయాలకు చేపట్టవలసిన చర్యలు, శిక్షలు పటిష్టంగా అమలు చేయాలని, ప్రధానంగా జస్టిస్ పున్నయ్య కమీషన్ సిపార్సులు 1989 అత్యాచారాల నిరోధక చట్టం చెప్తున్న, విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీలలో అనేక లోపాలు ఉన్నాయి.

సెక్షన్ 21(2)4 చట్టం పర్యవేక్షణ కు ప్రత్యక అధికారి,21(2)(5) మండల,జిల్లా, రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీలు, 21(2)(6) కేసుల సమీక్ష, పునరావాసం, 21(2)(7) ప్రకారం బాధితులకు రక్షణ కల్పించాలి. రూల్ 9 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి స్థాయి అధికారిగా, ఎస్.సి, ఎస్.టి ల వర్గాలవారి నుంచి నియమించాలి. నోడల్ అధికారి నియామకం ఇంకా జరగలేదు.

జీ.ఓ నెంబర్ 105 ప్రకారం, ప్రతీవారం తహాశీల్దార్ మరియు ఇతరులతో కలసి ఒక గ్రామము లో అంటరానితనం నిర్మూలన కోసం ప్రచారం చెయ్యాలి. ప్రతినెల జిల్లా కలెక్టర్ గారికి నివేదిక పంపాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్ గారి సారధ్యంలో విజిలెన్స్ కమిటీ మీటింగ్ లు జరగాలి. ప్రతీ నెల మండలంలో ఒక గ్రామంలో ఎం ఆర్.ఓ సారధ్యంలో పౌర హక్కుల దినం పాటించాలి. జీ.ఓ నెంబర్ 111 ప్రకారం అత్యాచారాల కు అవకాశం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి శాంతి కమిటీలు వెయ్యాలి. జీ.ఓ. నెంబర్ 106 ప్రకారం కులనిర్మూలనకు కృషి చేసినవారికి, ఎస్.సి.ఎస్.టి లకు మరియు ఓ.సి లకు అవార్డులు ఇవ్వాలి.

1989 చట్టం కాని, జస్టిస్ పున్నయ్య కమీషన్ సిపార్సులు కానీ అత్యాచారాలను నిరోధించాలని ప్రధానంగా చెప్పాయి కానీ ప్రధాన లోపం నిరోధించటంలోనే ఉందని మీ దృష్టికి తీసుకువస్తున్నాం. విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా కేవలం అధికార పార్టీకి చెందినవారే కాకుండా నిజాయితీగా పనిచేస్తున్న ఇతర దళిత, గిరిజన సంఘాల నాయకులను కూడా నియమిస్తే, మరింత అర్ధవంతంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు. హోంశాఖమాత్యులు మేకతోటి సుచరిత పై విషయాలపై తగుచర్యలు తీసుకోవడం ద్వారా దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జె వి ప్రభాకర్ , అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ గౌరవ అధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు , మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు , దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు బోడపాటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ ఆశ్రమంలో పండ్లు, రొట్టెలు పంపిణీ




గాజువాక: నారి పిన్ని సురేష్ ఆరో వర్ధంతి సందర్భంగా మహాత్మా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు జాగరపు శ్రీను ఆధ్వర్యంలో జగ్గు సెంటర్ వద్ద నున్న స్ఫూర్తి అనాధాశ్రమంలో నారిపిన్ని సురేష్ తల్లిదండ్రులు చేతుల మీదుగా బ్రేక్ ఫాస్ట్, 10 గంటలకు కు గాజువాక ప్రాథమిక హాస్పిటల్లో పేషెంట్లకు,రోడ్ సైడ్లో కొంతమంది పేదలకు పండ్లు, రొట్టెలు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారాపిన్ని హరీష్, పృథ్వి, సునీల్ రెడ్డి, గుర్నాథ్ వినయ్, చందు , తరుణ్, వినోద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



*వి.ఎస్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత మేడపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీతమ్మధార రైతు బజార్ లో రైతులకు వినియోగదారులకు ఆటో కార్మికులకు పెట్రోల్ బంక్ నిర్వహించే కార్మికులకు ఉచిత మాస్కులు మరియు శానిటైజర్ లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరోనా విజృంభిస్తున్న సమయంలో మాస్కులు ధరించి భౌతిక దూరం పాటించాలని ఆయన సూచించారు. ఇప్పటికే ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.*

*ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరీ రామ్ కుమార్ రెడ్డి, రాఘవరెడ్డి శ్యామ్ కుమార్ రెడ్డి, పి.శీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.*

# మద్యం మత్తులో యువకుడి మెడ కోసిన మందుబాబులు..

## *తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్న బాధితుడు.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం...*



విశాఖపట్నం : దొండపర్తిలోని నెహ్రూ బజార్ జంక్షన్ లో రాత్రిపూట మందుబాబులు ఆగడాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. ఇటీవల దసరాను పురస్కరించుకుని ఆలయం వద్ద ఉన్న యువకుడిపై వీరంతా దాడి చేసి బీర్ బాటిల్ తో అతని మెడ కోశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బాధితుడి చికిత్స పొందుతున్నారు. సోమవారం వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి దొండపర్తి నెహ్రూ బజార్ జంక్షన్ సమీపంలో గల వారి వీధిలో దసరా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ఈ నేపథ్యంలో అదే ప్రాంతానికి చెందిన రవితేజ(20) అలియాస్ నాని అక్కడి రామాలయం వద్ద ఉండగా మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు అతనిపై దాడి చేశారు. వీరిలోని పాత నేరస్తుడు అయిన నవీన్ అనే వ్యక్తి పగిలిన బీరు బాటిల్ తో రవితేజ మెడ కోశాడు. దీంతో ఒక్కసారిగా రక్తస్రావం జరగడంతో గమనించిన స్థానికులు కేజీహెచ్కు తరలించారు. పరిస్థితి సీరియస్ గా ఉందని అక్కడి వైద్యులు చెప్పడంతో వేరే ఆసుపత్రికి తీసుకువెళ్లి కుటుంబ సభ్యులు ప్రస్తుతం రవితేజకు చికిత్స ఇప్పిస్తున్నారు. ఇదిలా ఉండగా దాడికి పాల్పడ్డ నవీన్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలిసింది. స్థానిక నెహ్రూ బజార్ వద్ద రాత్రి 10 దాటితే మందుబాబుల ఆగడాలు పెట్రేగి పోతున్నాయని, స్థానిక పోలీసులు వీరిపై దృష్టి సారించాలని అక్కడి వారు అంటున్నారు. సీఐ ప్రేమ్ కుమార్ నేతృత్వంలో నాలుగో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడా జిఎంగా మన్‌మోహన్ గుప్తా



విశాఖపట్నం : బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్, ఏపి తెలంగాణ జోన్ జోనల్ హెడ్ గా బాధ్యతలు చేపట్టారు. దేశంలోని ప్రముఖ బ్యాంకులలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఒకటి. మన్ మోహన్ గుప్తా బ్యాంకింగ్ రంగంలో అపారమైన అనుభవాన్ని కలిగి ఉన్నారు. గతంలో ఆయన దేనా బ్యాంక్ లో విభిన్న బాధ్యతలను, పదవులను నిర్వహించారు. బీఓబి కార్పొరేట్ కార్యాలయం (ముంబాయి)లో ఇటీవల ఎంఎస్ఎంఇ విభాగానికి అధిపతిగా, జిఎంగా సేవలు అందించారు. గతంలో దేనా బ్యాంక్ కార్పొరేట్ ఆఫీస్ లో జోనల్ హెడ్ గా నార్త్ ఇండియా ఆపరేషన్స్ ను పర్యవేక్షించారు.

పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల ప్రజల బ్యాంకింగ్ అవసరాలను గుర్తించి, సేవలను అందించడం జరుగుతుంద న్నారు. ఇరు రాష్ట్రాలలో కార్పొరేట్ విభాగాలకు, సాధారణ ప్రజలకు అవసరమైన పూర్తిస్థాయి సేవలు అందించే దిశగా పనిచేస్తామన్నారు.

## సమాచార హక్కుపై డా.రాజ్‌కుమార్‌కు ఏయూ డాక్టరేట్ ప్రదానం



ఆంధ్రాయూనివర్శిటీ : సమాచార హక్కు అంశంపై పరిశోధన చేసిన డా.చినిమిల్లి రాజ్‌కుమార్‌కు ఆంధ్రవిశ్వవిద్యాలయం జర్న లిజం మరియు మాస్ కమ్యూనికేషన్‌లో డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.

జర్నలిజం అధ్యాపకులుగా బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ డా.చల్లా రామకృష్ణ ఆధ్వర్యంలో డా.రాజ్‌కుమార్ పరిశోధన చేశారు.

సోమవారం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి డా.రాజ్‌కుమార్‌కు డాక్టరేట్ ప్రొసీడింగ్స్‌ను అందించారు. సమాచార హక్కును ప్రజా బాహుళ్యంలోకి తీసుకు వెళ్ళడానికి, అవగాహన కల్పించడానికి పత్రికలు కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా డా.చల్లా రామకృష్ణను డా.రాజ్‌కుమార్‌లను వైస్ ఛాన్సలర్ అభినందించారు.

## శ్రీశ్రీశ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి కళ్యాణం



భీమునిపట్నం: భీమిలి తగరపువలస రోడ్ లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవం సందర్భంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల శాసన సభ్యులు బడ్డుకొండఅప్పలనాయుడు, భీమిలి ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ జి .శ్రీనివాస్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, కలిగొట్ల భానోజీరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, వెంకట్రావులు ఆలయ సంప్ర దాయ ప్రకారం తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. అనంతరం కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ వీరిని మెమొంటో తో సత్కరించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు పురాణం శేషాచార్యులు, విష్ణు, సింహా చల దేవస్థాన అర్చకులు అనంతా చార్యులు బృందం ఆధ్వర్యంలో పూజా కార్య క్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమము లో వి.తాతాజీ ఆలయ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరలక్ష్మిని కిరాతకంగా హతమార్చిన వ్యక్తిని బహిరంగ ఉరితీయాలి

**- సీఆర్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం**



గాజువాక :సుందరయ్య కాలనీలో వరలక్ష్మిని కిరాతకంగా హత్య చేసిన అఖిల్ ను తక్షణమే బహిరంగ ఉరి తీయాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్పీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం ఒక పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...ఈ హత్య కేసు మొత్తం రాష్ట్రంలోని ఆడపిల్లల తల్లిదండ్రులను భయాందోళనలకు, అభద్రతా భావాన్ని తొంగిచూసేలా చేయడం తమ ఫోరం ఖండిస్తోందని అన్నారు. ఈ హత్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నిందితుడిని తక్షణమే శిక్షించాలన్నారు. శత శాతం ఉరి శిక్షను అమలు జరిగేలా కట్టు దిట్టమైన సెక్షన్లు ప్రయోగించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారణ చేపట్టాలన్నారు. ఈ కేసులోని నిందితుడు అఖిల్ తో పాటు ఆయనకు ప్రత్యక్ష, పరోక్ష మద్దతును అందించిన అందరికీ తగిన శాస్తి జరిగేలా హైదరాబాద్ దిశ కేసు మాదిరిగా విశాఖ పోలీసు యంత్రాంగం పక్కా ప్రణాళికతో చర్యలు చేపట్టి మొత్తం ఆంధ్రప్రదేశ్ లోని ఆడపిల్లల తల్లిదండ్రులకు భరోసా కల్పించే తీర్పులా ఉండాలని కోరారు. ఆడ పిల్లలు, మగ పిల్లలు అనే తేడా లేకుండా బాల్యం నుండే చట్టాలు, శిక్షలపై పూర్తి అవగాహన కలిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్విరామంగా అవగాహన సదస్సులు సమావేశాల్లో చర్చించేలా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని అన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రి, పోలీసు డిజిపి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి లేఖలు వ్రాశామన్నారు.

# బలహీన వర్గాలకు పెద్ద పీట

**32వవార్డు వైస్సార్సీపీ నాయకుడు కందుల నాగరాజు**




విశాఖపట్నం : ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ బడుగు బలహీన వర్గాల కు పెద్ద పీట వేస్తున్నారని 32 వ వార్డ్ వైస్సార్సీపీ నాయకుడు కందుల నాగరాజు అన్నారు. విశాఖ దక్షిణ శాసన సభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో నియోజక వర్గానికి చెందిన నూతనంగా నియమితులైన బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లకు అంకోసా ఫంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమం సందర్భంగా వార్డు నుంచి దాదాపు రెండువందలమంది కార్యకర్తలతో ఊరేగింపుగా బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ దేశంలో ఏ నాయకుడు చేయలేని విధంగా బడుగు బలహీన వర్గాలకు జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని ప్రశంసించారు.రాష్ట్ర వ్యాప్తంగా 56 బీసి కార్పొరేషన్ల ను ఏర్పాటు చేసి చైర్మన్లను 672 మంది డైరెక్టర్లను నియమించడం అభినందనీయమన్నారు.కోలగురువులు,సబీరా బేగం,కనకల ఈశ్వర్,సనపల రవీంద్ర భరత్,బత్తిన పుష్పలత,సకలాబక్తుల ప్రసాద్ రావు,రొట్టా మోహన్ బాబు లకు కందుల నాగరాజు అభినందనలు తెలిపారు.వాసుపల్లి డైనమిక్ గా పనిచేస్తున్నారని,వాసుపల్లి నాయకత్వంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధిపనులు జరుగుతాయన్నారు.సన్మాన కార్యక్రమంలో కందుల నాగరాజుతో పాటుగా మాజీ కొర్పొరేటర్ ఆలేటి హేమలత,రమణమ్మ, చిట్టెమ్మ, హేమలత, హరీష్,పాల్,మేరీ తదితరులు పాల్గొన్నారు.

## తమ్మిరెడ్డికి కిరణ్ జన్మదిన శుభాకాంక్షలు



అచ్యుతాపురం : జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివ శంకరరావు పుట్టిన రోజును పురస్కరిం చుకొని సోమవారం తమ్మిరెడ్డి నివా సంలో పూడిమడక జనసేన పార్టీ నాయకులు ఎరిపల్లి కిరణ్ పుష్ప గుచ్ఛం అందజేసి జన్మ దిన శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## టీడీపీ ఆధ్వర్యంలో మారికవలసలో ఘనంగా అన్నసమారాధన



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 5 వ వార్డు మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనీలో దుర్గ నవరాత్రి ముగింపు వేడుకలను పురస్క రించుకొని కాలనిలో అన్నసమారాధన నిర్వ హించారు. టీడీపీ నేత మొల్లి లక్ష్మణరావు ఆధ్వ ర్యంలో సోమవారం సుమారు 4వేల మందికి అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. టీడీపీ ఐదవ వార్డ్ అభ్యర్థి మురళి హేమ లత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో...

వాండ్రాసి అప్పలరాజు, బోయి శ్రీను, జయ, దొర, ఈగల రవి, ఓలేటి శ్రావణ్, నమ్మి రవణ, నాయుడు, నాగేశ్వరరావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం స్వాధీనం




భీమునిపట్నం : భీమిలి మండ లం దాకమర్రి గ్రామం సర్వే నెం.244/6:0.88 సెంట్లు ల ప్రభుత్వ భూమినీ ఆక్రమించారు సోమవారం ఆర్ఐ దువ్వి రామ కృష్ణ ఆధ్వర్యంలో ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ స్థల బోర్డ్ ను పెట్టారు. ఇందులో వీఆర్ఓ, విఆర్ఎ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్డిఐలో ముగిసిన నిఘా వారోత్సవాలు




విశాఖపట్నం: గత వారం రోజులుగా స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం నాడు సంస్థ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం డా.నరసింహ దాసు మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో యువతదే ప్రధాన పాత్రయని, నీతి నిజాయతీలతో గడిపే జీవనం అందరికీ ఆదర్శప్రాయమని, ప్రతి ఒక్కరూ తమవంతుగా మంచి చెడు విచక్షణతో ముందుకు సాగాలని ఉద్భోదించారు. తమకున్న అవగాహనని పదిమందికి పంచి నవ భారత నిర్మాణానికి నేటి తరం నడుంకట్టాలని మేనేజర్ కిరణ్ కుమార్ అన్నారు.

తమ అనుబంధ కేంద్రమైన రెడ్డిపల్లి ని కలుపుకుని విద్యార్థులకై నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు, శ్రీను, మోహన్, దీప్తి, సుమిత్ర లతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తీసిన కొన్ని చిత్రాలను జతపరచు చున్నాము.

# యువకుడు ఆత్మహత్య



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 5వ వార్డు మరికవలసా రాజీవ్ గృహకల్ప కాలనీ లో యువకుని ఆత్మహత్య స్థానికంగా కలకలం రేపింది. యువత చిన్నపాటి కారణా లకే సహనాన్ని కోల్పోతూ ఆత్మహత్యలకు పాల్పడు తున్నారు.

ఇలాంటి ఘటనే మధురవాడ మారికవలసా రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 54 వానపల్లి సాయి ప్రకాష్ (23) అనే యువకుడు సోమవారం అత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన ఉలవరల మేరకు సాయి ప్రకాష్ ఐటిఐ చదువుకొని ఎలక్ట్రిషన్ గా పని చేస్తున్నాడు. స్నేహితులు పుట్టినరోజు వేడుకలు లో పాల్గొని తర్వాత నేరుగా బ్లాక్ నెంబర్ 54 దగ్గర స్నేహితులతో మాట్లాడుతుండగా పదే పదే తల్లి పిలవడంతో అసహనానికి గురై మేడ పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న సాయి ప్రకాష్ ను స్థానికుల సహాయంతో బంధువులు నగరంలోని ప్రధమ హాస్పిటల్ తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించడంతో పోస్టుమార్టం నిమిత్తం కేజిఎచ్ కు తరలించారు.

సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ హరికృష్ణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హత్యకు గురైన వరలక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలి

**- జనసేన పార్టీ విశాఖ ఉత్తర ఇన్‌ఛార్జ్ పసుపులేటి ఉషాకిరణ్**



గాజువాక : నియోజకవర్గం శ్రీ నగర్ కాలనీలో ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురైన వరలక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని,నిండుతుడిని కఠినంగా శిక్షించాలని

జనసేన పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇంచార్జ్ పసుపులేటి ఉషాకిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హత్యకు గురైన వరలక్ష్మి ఇంటికి వెళ్లి వాళ్ల తల్లిదండ్రులను విశాఖ ఉత్తర నియోజకవర్గ జనసేనాపార్టీ ఇంచార్జ్ పసుపులేటి ఉషాకిరణ్,70వ వార్డ్ జనసేనపార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు లంకల మురళీదేవి లు ఓదార్చారు. సంఘటన వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉషాకిరణ్ మాట్లాడుతూ ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. హత్యకు పాల్పడిన అఖిల్ సాయిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకొని, తగిన న్యాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళలకు రక్షణ కలిగే చట్టాలను మరింత పదును పెట్టాలని ప్రభు త్వాన్ని కోరారు. ఉషాకిరణ్ తోపాటు జనసేన వీర మహిళలు కళావతి, అడబాల లక్ష్మీ, కళ, దుర్గ ,శివ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి భీమిలి జోన్ 3వవార్డు వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం



భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా భీమిలి జోన్ 3వవార్డు వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పులమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం కోసం త్యాగాలు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వై.సి. పి సీనియర్ నాయకులు మైలపిల్లి షణ్ముఖరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, ఎస్.సి సెల్ నాయకులు ఎ.సూర్య ప్రకాష్, సీనియర్ నాయకులు చెల్లూరి గౌరి నాయుడు,బాకి రమణా రెడ్డి, మైలపిల్లి లక్ష్మణరావు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు,వై.అచ్చిబాబు,బోని సంజీవ్ రావు, అప్పికొండ అప్పలనాయుడు, రాకోతు నర్సింగ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ఉండాలా?

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ఉండాలా?మార్కెట్ ఆర్థికవ్యవస్థ ఉండాలా అనే మౌలిక ప్రశ్న ప్రపంచదేశాలను ఎంతోకాలంగా వేధిస్తున్నది. ఇందుకు సంబంధించిన ప్రయోగాలకు మన దేశం కేంద్ర బిందువు అయింది. ప్రధాని పీవీ సారథ్యంలో మన దేశం ఆర్థిక సంస్కరణల వైపు నిర్ణయాత్మకమైన మలుపు తీసుకున్న తర్వాత కూడా ఈ చర్చ ముగిసిపోలేదు. అయితే ఈ అంశంలో పీవీ వైఖరి భిన్నమైనది. ప్రణాళికా, మార్కెట్ విధానాల్లో ఏ మార్గాన్ని చేపట్టినా వికేంద్రీకరణ జరపడం, ప్రజలను భాగస్వాములను చేయడమే అసలు లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రణాళికారచన, ఆచరణ- రెండూ పంచాయతీరాజ్ సంస్థకే దత్తం చేయాలని ముఖ్యమంత్రులకు సూచించారు.

నాదృష్టిలో ప్రణాళిక, మార్కెటు యంత్రాంగంలో ఏదైనా ఒకదానిని మాత్రమే ఎంపిక చేసుకోవాలనేది ప్రశ్న కాదు. ఏ విధంగా అట్టడుగు స్థాయి నుంచి పైవరకు వికేంద్రీకృత వ్యవస్థను శక్తిమంతం చేయడం, అభివృద్ధిలో ప్రజలను వాస్తవంగా భాగస్వాములను చేయడమనేది కీలకమైన ప్రశ్న. విధాన రచన ముఖ్యంగా కీలకమైన అంతరంగ విషయాలైన మానవ అభివృద్ధి, ఆర్థిక అభివృద్ధి రంగాలలో సంపూర్ణ దృక్పథాన్ని అభివృద్ధి చేయడంలో ఒక సమీకృతమైన పాత్రను పోషించడమే నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిజమైన సవాలు. రాష్ట్ర ప్రభుత్వాలు, పంచాయతీరాజ్ సంస్థలు ఈ విషయాన్ని కూలంకషంగా చర్చించి మార్గాన్ని అన్వేషించాలి.

అక్షరాస్యత, కుటుంబ సంక్షేమాలవంటి రెండు ముఖ్య రంగాలను ఉదాహరణగా తీసుకొని నా మనస్సులో ఉన్నదేమిటో విపులీకరించనివ్వండి. కొద్దికాలం క్రితం వయోజన విద్య ప్రభుత్వ బాధ్యతగానే భావించబడింది. సంపూర్ణ అక్షరాస్యతకు మొదట కేరళలోను ఇప్పుడు మరీ వెనుకబడిన ప్రాంతాలలో సైతం ప్రారంభించబడిన ప్రాంతీయమైన కాలపరిమితిగల ప్రజా ఉద్యమాలు ఈ మధ్యకాలంలో సాధించిన విజయాలు ఎనిమిదవ ప్రణాళికా కాలంలో నిరక్షరాస్యతను పూర్తిగా రూపుమాపగలమన్న విశ్వాసాన్ని కలిగించాయి. ఈ ఉద్యమాలు సమాజంలోని అందరు సభ్యులు, కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జీవోలు) స్థానిక ప్రజలు మొదలైనవారందరి సహకారంతో నడిచాయి. ఈ విధంగానే ఎనిమిదవ ప్రణాళికలో కుటుంబ సంక్షేమం, జనాభా నియంత్రణలకు సంబంధించిన వ్యూహం, ప్రణాళికా రచన, ఆచరణ పాలనా విషయాలలో పూర్తి బాధ్యత పంచాయతీరాజ్ సంస్థలపై ఉంచుతుంది. ప్రజలను ఈ కార్యక్రమాలలో భాగస్వాములు చేయడంపై ఎక్కువగా ఆధారపడుతున్నది.

ఈ సందర్భంలో పార్లమెంటు సభ్యులను వారి వారి నియోజకవర్గాలలోని అభివృద్ధి కార్యక్రమాలలో పాత్రధారులను చేయాల్సిన అవసరం గురించి ప్రత్యేకంగా చెప్పదలచుకున్నాను. ఈ విషయంలో ఫిర్యాదులు రావడం కొనసాగుతున్నది.పార్లమెంటుకు మనం బాధ్యత కలిగి ఉన్నామనే సత్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజాప్రతినిధులుగా పార్లమెంటు సభ్యులు వారి నియోజకవర్గంలోని విషయాలపై సహజంగానే ఆసక్తి కలిగి ఉంటారనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, దేశంలోని అభివృద్ధి కార్యక్రమాలలో వారిని పాత్రధారులను చేయుటకై ఒకే విధమైన పద్ధతి అవసరం ఎంతైనా ఉంది. ఫిర్యాదులు పదే పదే రావటం వల్ల ఈ విషయాన్ని ఈ సమావేశంలో లేవనెత్తాల్సి వచ్చింది. ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోమని ముఖ్యమంత్రులకు విన్న విస్తున్నాను.

సవాళ్ళను ఎదుర్కొనుట: ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను, 8వ ప్రణాళిక ఈ విధంగా ఎదుర్కోవాలనుకుంటున్నది. ప్రజల సాంఘిక వినిమయ అవసరాలకు చేసే కేటాయింపులలో ఎంతో వెనుకబడి ఉన్నాం. పేదరికం న్యాయమైన అవసరాల నిరాకరణ స్థాయి తగ్గినప్పటికీ ఇంకా ఆమోదించలేనంతగా ఉంది. అక్షరాస్యత ముఖ్యంగా స్త్రీలలో ఇప్పటికీ చాలా తక్కువ స్థాయిలో ఉంది. ఇంకా ఎక్కువగానే ఉన్న శిశు మరణాలు, తీవ్రమైన నిరుద్యోగ సమస్య ఆందోళన కలుగజేస్తున్నాయి. పెరుగుతూనే ఉన్న విత్త, బడ్జెట్ లోట్లు, తీవ్రమైన చెల్లింపుల సమతుల్యం పరిస్థితి, ద్రవ్యోల్బణం, అంతేకాక ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించి దాన్ని శక్తిమంతంగా, అంతర్జాతీయ పోటీని తట్టుకునేవిధంగా చేయాల్సిన సత్వర ఆవశ్యకతవైపు కూడా మనం దృష్టిసారించాల్సి అవసరం ఉన్నది.

## వరలక్ష్మిపై ప్రేమోన్మాది దాడి అత్యంత దారుణం

*-జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయకుమార్*




గాజువాక: ఇంటర్ విధ్యార్థిని వరలక్ష్మిపై ప్రేమోన్మాది అఖిల్‌సాయి అతికిరాతకంగా హత్యచేయడం అత్యంత దారుణమని జనసేనాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయకుమార్ ఆవేదన వ్యక్తం చేసారు. సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మిడియాతో మాట్లాడుతూ... ఈ ఘటన జరిగిన వెంటనే జనసేనా పార్టీ రాష్ట్ర అద్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పందించారని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం ఆదుకునే విధంగా పోరాటం చేస్తామని అన్నారు. నిందుతున్ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మహిళలకు రక్షణ కల్పించాలని, మహిళలపై దాడులు నిర్వహించే వారిని ఉపేక్షించవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోగిన బడిగంటలు



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 6 వ వార్డు లో చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుమారు 8 నెలల తర్వాత సోమవారం మళ్లీ తెరుచుకుంది. ఈ నేపథ్యంలో 10 వ తరగతి విద్యార్థులకు తరగతులు ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏం రాజబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుంచి పాఠశాలలు ప్రారంభించామని తెలిపారు. కొవిడ్ దృష్ట్యా పిల్లలకు మాస్కులు, శానిటైజర్ లు తో తరగతి 16 నుంచి 20 మంది పిల్లలు ఉండే విధంగా ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.

అలాగే స్కూల్ పరిసరాలు తరగతి గదులు మొత్తం శానిటైజేసన్ చేయించామని, తల్లిదండ్రుల యొక్క ఆమోద ఒప్పంద పత్రం తో అనుమతించామని అన్నారు.అనంతరం మొత్తం పాఠశాల సిబ్బందికి కరోనా పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

# కళింగ చరిత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే

**- కళింగుల అభివృద్ధికి కృషి చేస్తా**

**- కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్ర**





విశాఖపట్నం: నగరంలో ఏర్పాటు చేసిన బీసీ నాయకుల సన్మాన సభ లో సనపల రవీంద్ర భరత్ మాట్లాడుతూ పుట్టిన కులానికి సేవ చేసే అవకాశం దొరకడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానని అతి చిన్న వయస్సులోనే స్టేట్ డైరెక్టర్ గా ఎంపిక అవడం ద్వారా తన మీద బాధ్యత మరింత పెరిగింది అని అన్నారు కళింగ కుల పెద్దల సలహాలు సూచనలు మేరకు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉంటాను అన్నారు ఈ సందర్భంగా ఆయనని ఘనంగా సత్కరించడం జరిగింది.

**కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్ కు ఘణ సత్కారం**

విశాపట్నంలోని దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ నాయకుల సన్మాన కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గా నియమితులైన సనపల రవీంద్ర భరత్ ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఆయనతో పాటు మిగతా డైరెక్టర్లు ను కూడా సత్కరించారు. ఈ సందర్భంగా భరత్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు జాన్ వెస్లీ, అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరీ, మైనారిటీ అధ్యక్షులు షరీఫ్, వార్డు ప్రెసిడెంట్స్, కార్పొరేటర్ అభ్యర్థులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



*విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు సూర్యనగగ్‌లో చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న కమ్యూనిటీ భవన నిర్మాణం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఉత్సాహంతో 49వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి అల్లు శంకరా రావు పాల్గొని వారి చేతులు మీదుగా బోరు కి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హి.హెచ్. అప్పారావు, ఎన్. రాజు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.*

## నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంచాలని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

కాకినాడ : ఇటీవల కాలంలో నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, తక్షణమే అదుపులోకి తీసుకురావాలని సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సెంటర్ వద్ద గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు,ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నేత కె.సత్తిరాజులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. ఒక ప్రక్క కరోనా సమయం లో ఉపాధి తగ్గిపోయిందని, చాలీచాలని వేతనాలతో సామాన్యులు జీవనానికి ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తీసుకువచ్చిన 3 చట్టాలు రైతాంగాన్ని దివాళా తీయించడమే కాకుండా ధరలు విపరీతంగా పెరగడానికి కారణం అవుతాయన్నారు.కరోనా సమయం లో అంబానీ, ఆదానీ ల ఆస్తులు బాగా పెరిగాయంటే పాలకుల విధానాలు ఎవరి కోసమో అర్థమవుతుందన్నారు. పెట్రోల్, డీజిల్ ను జి.ఎస్.టి. పరిధిలోకి తీసుకురావాలని, ఉల్లిపాయలను నిత్యావసరాల జాబితా ఉంచాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల స్థిరీకరణ నిధి ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతు బజార్ ల ద్వారా సామాన్యులకు సబ్సిడీ ధరలకైనా నిత్యావసర వస్తువులు, కూరగాయలు అందించాలని, బ్లాక్ మార్కెట్ అరికట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌తో పాటు పిట్టా జానకి రామారావు పాల్గొన్నారు.

# నిందితులను బహిరంగంగా ఉరి తీయాలి

***- వరలక్ష్మి కుటుంబ సభ్యులకు తక్షణమే న్యాయం జరగాలి***

***- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి డిమాండ్***



గాజువాక : విశాఖపట్నం సిటీ పరిధిలో గాజువాక నియోజకవర్గం శ్రీనగర్ కాలనీలో 17 ఏళ్ల మైనర్ బాలిక అమానుషంగా హత్యకు గురికావడం చాలా దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారి తల్లిదండ్రులను పేడాడ రమణకుమారి పరామర్శించడం జరిగింది. అనంతరం రమణి కుమారి మీడియాతో మాట్లాడుతూ మునుముందు ఇటువంటి దారుణమైన సంఘటనలు జరగకుండా ఉండాలి అంటే కఠినమైన శిక్షలను వెంటనే అమలు చేయాలని నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. హైదరాబాదులో జరిగిన మాదిరిగా ఎన్కౌంటర్ చేయాలని, బహిరంగంగా ఉరితీయాలని అప్పుడే ఇంకొక తప్పిదం చేయడానికి వేరొకరు భయపడతారు అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది.

ఆమెతోపాటు నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునంద దేవి, అచ్చి బాబు, స్వర్ణ, మసేనమ్మ, పాల్గొన్నారు.

# మీడియాపై దాడులను అరికట్టాలి



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా మీడియా పై జరుగుతున్న ప్రత్యక్ష దాడులపై చట్టపరమైన చర్యలు తీసుకొని జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ విషయంలో ప్రధాని దృష్టికి తీసుకొని వెళ్లి జర్నలిస్టులను ఆదుకోవాలని ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏడబ్ల్యూజేఏ) జాతీయ అధ్యక్షుడు డాక్టర్. కే. కోటేశ్వరరావు (కేకేఆర్) గౌరవ కేంద్ర మంత్రిని కోరారు. సోమవారం కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి ముక్తార్ అబ్బాస్ నఖ్వీ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డా. కేకేఆర్ మాట్లాడుతూ, కరోనా కారణంగా ఆరు నెలలుగా యాజమాన్యాలు జీతాలు చెల్లింపులు జరపక పోవడంతో ఫ్రంట్ వారియర్స్ గా నిలిచిన జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఏడబ్ల్యూజేఏ నాయకులు వినోద్ బిధురి, జి.వి.చారి, కైలాష్ చంద్ర తివారి, ముస్తఫా ఖాన్ తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించి, వారిని ఆదుకోవాలని కేకేఆర్ అన్నారు. కేంద్ర మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాన్నీ ఇచ్చి ఆయనకు వినతిపత్రం అందించారు. జర్నలిస్టులకు ప్రత్యేక భృతి అందించాలని, కరోనా కారణంగా వారికి జీవనోపాధి కరువైందన్నారు.

## మాధవధార గ్రామ సేవకులు భగవతి శ్రీరామమూర్తి కి ఘన సన్మానం



మర్రిపాలెం : మాధవధార గ్రామాన్ని భగవతి శ్రీరామమూర్తి ఎంతో అభివృద్ధి చేశారని మాధవధార గ్రామ ప్రజలు అన్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే లో జనరల్ అసిస్టెంట్ గా ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా భగవతి శ్రీరామమూర్తి దంపతులను మాధవధార గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. మాధవధార శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్షుడు గా వ్యవహరించి మాధవధార గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. మాధవధార గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ కుంచ మాంబ అమ్మవారి విగ్రహాన్ని నిర్మించి సాలిగ్రామ నిర్మాణాన్ని చేపట్టడమే కాకుండా కోదండ రామాలయం ఆవరణలో అమ్మవారు శతకం పట్టు వద్ద షెడ్డు నిర్మించారు. అదేవిధంగా మాధవధార స్మశానవాటికలో మహాశివుని విగ్రహంతోపాటు కాటికాపరి విగ్రహాలను నిర్మించి మాధవధార గ్రామాన్ని మరింత అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా మాధవధార గ్రామ ప్రజలు ఎస్ టి వి రమణ మూర్తి,కనమటి రఘు,కూన పరశురాం, నంబాల ఈశ్వరరావు, కడపల శ్రీకాంత్, గొల్లపల్లి లక్ష్మణరావు, సనపల హరిబాబు అధిక సంఖ్యలో మాధవధార గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.



## నాన్‌షెడ్యూల్డ్ పంచాయతీలలో
# సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలి




సంకుపర్తి బురదగెడ. దబ్బలపాడు. చిన్న కోనేల చిమ్మిడివలస గ్రామాల్లో ఇటీవల కాలంలో కాళ్లు చేతులు వాపులు వచ్చి కడుపు పొంగి వింత వ్యాధితో 30 మంది గిరిజనులు మరణించారు వారికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజనులు రోగాల బారిన పడి మరణిస్తున్నప ప్రజాప్రతినిధులు స్పందిం చిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికి అయినా ప్రభుత్వం మెడికల్ కెంపులు పెట్టి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.



అనంతగిరి : అనంతగిరి మండలం పరిధిలో గల 5 నాన్ షెడ్యూల్ పంచాయతీల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న బంజరు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని రోడ్డు సౌకర్యం కల్పించాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో అనంతగిరి తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా ముట్టడి చేయడం జరిగింది. ఈసందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కిల్లో. సురేంద్ర మాట్లాడుతూ అనంతగిరి మండలంలో 5 నాన్ షెడ్యూల్ పంచాయతీ పరిధిలోని 80 గ్రామాల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న బంజరు పోడు భూములకు సంబంధించిన పట్టాలు ఇవ్వాలని కరకవలస.

# తమ్మిరెడ్డి శివశంకర్‌రావును కలిసిన జనసైనికులు



మధురవాడ : మహా విశాఖ జనసేన పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తమ్మిరెడ్డి శివశంకర రావు జన్మదిన సందర్భంగా సోమవారం జన సైనికులు శుభాకాంక్షలు తెలిపారు. ఎండాడ పార్టీ కార్యా లయంలో భీమిలి నియోజకవర్గం మహా విశాఖ 7వ వార్డు తరుపున వార్డ్ జనసేన నాయకులు నాగోతి నాయుడు మర్యాద పూర్వ కంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అలాగే 8వ వార్డ్ కార్పరేటర్ అభ్యర్థి శాఖరి శ్రీను బాబు & టీమ్ కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయ కులు బి.వి. కృష్ణయ్య, పిళ్ళా శ్రీనివాస్‌రావు, జగ్గుపిల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా వ్యర్థాలతో కలుషితమైన
# చెరువు పరిశీలనకు వచ్చిన జాయింట్ కలెక్టర్‌కు బండారు వినతి



పరవాడ : ఫార్మా వ్యర్ధ రసాయనాలు చెరవులో కి పంపడము వలనమ పరవాడ పెద్ద చెరవులో చేపలు చనిపోయిన సంగతి అందరికీ తెలిసిందే. ఈచెరవు పరిశీలనకు సోమవారము విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ గోవిందరావు పరిశీలించారు.వీరికి పెందుర్తి నియోజక వర్గ టిడిపి ఇంచార్జి బండారు అప్పల నాయుడు వినతి పత్రము అందజేశారు. అనం తరము బండారు మాట్లాడుతూ పరవాడ మండలం లోని అన్ని గ్రామాల నుంచి భూగర్భ జలాలను పరిశీలనకు పంపాలి అని కోరారు. ఈ చెరువు నీటితో వ్యవసాయం చేసిన పంట కలుషితం అయిందో లేదో పరీక్ష చేయిం చాలి అని అన్నారు. చనిపోయిన చేపల వల్ల నష్ట పోయి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి అని కోరారు. ఫార్మాసిటీ పరిసర ప్రాంతాలలో అన్ని గ్రామా లలో ప్రజలకు వైద్య పరీక్షలు చేయించాలి అని డిమాండ్ చేశారు.

# మాతృభూమి ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం ప్రారంభం



భీమునిపట్నం: మాతృభూమి ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవం ఆనంద పురం మండలం వెల్లంకి గ్రామం లో ఘనంగా జరి గింది. ఈ మాతృభూమి ఫౌండేషన్ ఫౌండర్ కొటారి కిరణ్ ముఖ్య అతిథిగా వచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్స రాలుగా మాతృభూమి ఫౌండేషన్ రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిం దని, ఇక ముందు కూడా మంచి కార్యక్రమాలు చేస్తా మని విశాఖపట్నంలో రాష్ట్ర ప్రధాన కార్యాలయం పెట్టడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కొర్రాయి తేజ ఆశిష్ మాట్లాడుతూ ప్రజలకి మరింత అందుబాటులో ఉండాలని, ప్రజాసమస్యలు గుర్తించి అలానే పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ సోమవారం పౌండేషన్ 20 మంది విశాఖపట్నం సభ్యు లతో ఉందని చెప్పారు. ఇంకా ఈ కార్య క్రమంలో పిన్నింటి వెంకట రమణ, కాకర రమణ, పడాల రాము, పడాల అప్పలనాయుడు, చెన్న సత్యం, కంచరాపు శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యులు నమ్మి రమేష్, నమ్మి గోవింద్, సురేష్, సాయి రాజు, కిలారి వెంకట్‌రావు, మహేష్, సురేష్, జీవన్, రమేష్ పాల్గొన్నారు.

# నవోదయలో ఘనంగా 'ఏకతా దివస్'



పెద్దాపురం : ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా స్థానిక నవోదయ విద్యాలయంలో 'ఏకతా దివస్' వేడుకలు విద్యా లయ ప్రిన్సిపాల్ జె.వి.రమణ అధ్యక్షతన కోవిడ్ నియమాను సారంగా ఘనంగా జరిగాయి. ముందుగా దీప ప్రజ్వలన చేసి పటేల్ మరియు ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లా డుతూ స్వతంత్ర్య భారతావనికి తొలి ఉప ప్రధానిగా, గృహ మంత్రిగా పటేల్ తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన చర్యలు భారత ముఖ చిత్రాన్ని మార్చేసి, సమైఖ్య భారతావనిని ఆవిష్క రించాయన్నారు. సూటిగా, నిర్భయంగా, నిజాయితీతో కుండ బద్దలు కొట్టినట్టు మాట్లాడే ఆయన నైజం భారత చరిత్రలో ప్రత్యేకతను సంతరించుకుందని, ఆయన గొప్ప దేశ భక్తుడు, ఉక్కు సంకల్పంతో ముందుకు సాగిన దార్శనికుడని కొనియాడారు. ఈ సందర్భంగా ఏకతా ప్రతిజ్ఞను విద్యాలయ సిబ్బందిచే చేయించారు.

ఇదే సభలో ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నివాళు లర్పిస్తూ ఆమె సేవలను స్మరించు కున్నారు. 'ఏకతా దివస్' సందర్భంగా ఆన్‌లైన్ విధానములో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పోస్టర్ తయారీ, దేశభక్తి నినాదాల లాంటి పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు.

# గంజాయితో ఉత్తరప్రదేశ్ కు చెందిన ఇద్దరు యువకుల అరెస్ట్
## 100 కేజీల గంజాయి బొలెరో వాహనం స్వాధీనం



విశాఖపట్నం : బొలెరో వాహనంతో ఇద్దరు ఉత్తరప్రదేశ్ కు చెందిన ఇద్దరు యువకులు గంజాయిని తరలిస్తుండగా జిల్లా పోలీసులకు చిక్కారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రోలుగుంట ఎస్సై ఉమామహేశ్వర రావుకి ముందస్తు సమాచారం అందిన మేరకు ఎస్ఐ, తన సిబ్బందితో పెద్ద పేటజంక్షన్ దగ్గర కాపు కాశారు. అయితే ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఇద్దరు బొలెరో వాహనంలో వస్తుండగా వారిని ఆపి పూర్తిగా తనిఖీ చేయగా 100 కేజీల గంజాయి దొరికింది. దీంతో బోలోరా వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో ఒకరు రమేష్ కుమార్ యాదవ్, మరొకరు వసిష్ఠ్ యాదవ్. మీరు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బాలే జిల్లా నుండి ఇక్కడకు వచ్చి విశాఖ ఏజెన్సీలో 100 కేజీలు గంజాయిని కొనుగోలు చేసి బొలెరా వాహనంలో గంజాయి నింపుకుని నర్సీపట్నం వస్తున్నారనే ముందస్తు సమాచారంతో పెద్ద పేట జంక్షన్ వద్ద వీరిని ఎస్సై ఉమామహేశ్వరరావు సిబ్బంది తో అదుపులోకి తీసుకున్నారు. వీరి నుండి 100 కేజీల గంజాయి, రెండు సెల్ఫోన్లు, 3 వేల రూపాయల నగదు సీజ్ చేసి వీరిని రిమాండుకు తరలించారు.

## ఆల్ ఇండియా సైనిక స్కూల్స్ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

శ్రీకాకుళం : ఆల్ ఇండియా సైనిక స్కూల్ లో ప్రవేశాలకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సీనియర్ డైరక్టర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్స్-2021 వారు 6 వ తరగతి, 9వ తరగతిలో ప్రవే శాలకు జనవరి 10వ తేదీన ఎంట్రెన్స్ పరీక్షను నిర్వహించనున్నట్లు డైరక్టర్ తెలిపారు. దేశంలోని 33 సైనిక పాఠశాలలో ప్రవేశాలకు అవకాశం వుంటుందన్నారు. ఈ ఎగ్జామినేషన్ వ్రాత పరీక్ష ద్వారా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు వుంటాయని తెలిపారు. 6 వ తరగతిలో ప్రవేశాలు బాలికలకు మాత్రమే అవకాశం వుంటుం దని, వారు 31.03.2021 నాటికి 10 నుండి 12 సం.లలోపు వయస్సు కలిగి వుండాలని తెలిపారు. 9 వ తరగతిలో ప్రవేశానికి 13 నుండి 15 సం.లలోపు వయస్సు కలిగి వుండి, 8 వ తరగతి ఉత్తీర్ణత కలిగి వుండాలని సదరు ప్రకటనలో తెలియచేసారు. ఎస్సీ, ఎస్టీలు పరీక్ష ఫీజు రూ.400/- లు మరియు ఇతరులకు రూ.550/-లు చెల్లించ వలసి వుంటుంది. యితర వివరాలను www.nta.ac.in ద్వారా తెలుసుకోవచ్చునని తెలిపారు.

# "దర్శక కళమణిరత్న" మణి భూషణ్ కు జాతీయ పురస్కారం



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ అండ్ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ,రాబ్ ఫిలింస్ ఇంటర్నేషనల్, టీవీ టూరిజం ఛానల్ అధినేత ప్రముఖ దర్శకుడు శ్రీ మణి భూషణ్ గారి వినూత్న సేవలకు , వారి అవగాహన చిత్రాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం లో వారు చేసిన అపారమైన కృషికి మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ అభివృద్ధికి వారు చేసిన నూతన ఆవిష్కరణలను గుర్తిస్తూ ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆధారణాలయా చారిటీస్ మరియు వేదిక సీసీటీవీ సొసైటీ వారి అద్వర్యం లో జరగబోవు జాతీయ విశిష్ట ప్రతిభ పురస్కార్ 2020 లో భాగంగా "దర్శక కళమణిరత్న "" అవార్డును ఈరోజు రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని , ఏపీఎన్జిఓ హోమ్ వేదికగ విజయవాడ లో జరిగిన ఒక కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు శ్రీ నరేంద్ర గారి చేతులమీదుగా మణి భూషణ్ గార్కి ప్రముఖుల సమక్షం లో అవార్డు ప్రధానం చేసారు.

ఈ సందర్భంగా జాతీయ అవార్డు గ్రహీత శ్రీ మణి భూషణ్ గారు మాట్లాడుతూ సుమారుగా 1997 నుండి అనగా 23 ఏళ్ళనుండి సమాజానికి ఏదో చెయ్యాలనే తపనతో నేను చేసిన చిత్రాలు ఎంత ప్రజాదరణ పొందాయని. ఎన్నోరాష్ట్ర ప్రభుత్వ అవార్డులు తెచ్చిపెట్టాయని. విశాఖ పర్యాటక రంగ అభివృద్ధికి ఎంతో సేవ చేసానని , ప్రపంచ పర్యాటకులకు విశాఖ అందాలు కళ్ళకు కట్టినట్లు చూపించి విశాఖ పర్యాటకం దశ దిశలా వ్యాప్తి చేయడం లో మా "" చూశారా విశాఖ "" డాక్యూమెంటరీ చిత్రం ప్రధాన పాత్ర పోషిచిందని , అలాగే ఉత్తరాంధ్ర పురాతన ప్రాచీన దేవాలయాల చిత్రాలను నిర్మించి దేవాలయ అభివృద్ధికి సామాన్య ప్రజానీకానికి అవగాహనా కలిపించడం లో కృతార్థులమయ్యామని. 24 గంటల పర్యాటక ఉచిత సమాచార హెల్ప్ లైన్ నెంబర్ 9848418582 ద్వారా ఎంతోమంది విదేశీ మరియు స్వదేశీ పర్యాటకులకు సమాచారం అందిస్తూ దేశం లోనే ఒకే ఒక్క ఉత్తమ పర్యాటక స్వచ్ఛంద సంస్థగా విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ స్థాపించి ఇటు ప్రకృతి , అటు పర్యావరణం పై ఎన్నో లఘు చిత్రాలు తీసి ప్రజల్ని చైతన్య వంతుల్ని చేస్తూ, తమ వంతు భాద్యతను నిస్వార్థంగా చేస్తూ, ఎన్నో సామజిక కార్యక్రమంలో పాల్గొంటూ మా సేవలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని. ఈ జాతీయ విశిష్ట ప్రతిభ పురస్కారం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని రాబోయే రోజుల్లో ఈ స్ఫూర్తి తో మరిన్ని మంచి సేవ కార్యక్రమాలతో ప్రజల్ని ముందుకు నడిపే కధాంశాలతో చిత్రాలు నిర్మించి ప్రతి ఒక్కరి హృదయాల్లో చెరగని ముద్ర వేస్తామని ఈ అవార్డు కు నన్ను ఎంపిక చేసినందుకు సంస్థ వారికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా రాబ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ ఎం డి మరియు హీరో నిర్మాత ఆదిత్య భూషణ్ మాట్లాడుతూ శ్రీ మణి భూషణ్ ఈ అవార్డు రావడం చాల గర్వాంగా ఉందని వారి సమకాలీన సామజిక రచన శైలి, దర్శకత్వ ప్రతిభ వారిని ఈ స్థానం లో ఉంచిందని ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాత అయ్యారని మరిన్ని అవార్డులు వారు అందుకోవాలని, త్వరలో ప్రెసిడెంట్ అవార్డు కూడా అందుకోవాలని ఆకాంక్షిస్తూ చిత్ర బృందం తరుపున శుభాకాంక్షలు తెలియజెసారు.

ఈ కార్యక్రమం లో సంస్థ సీఈఓ శ్రీ సీతారామస్వామి, ఎడిటర్ నీరజ భూషణ్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుపై ఏఎస్‌పి విచారణ



అచ్యుతాపురం : అట్రాసిటీ కేసుపై నర్సీపట్నం ఏ ఎస్ పి తుహిన్ సిన్హా సోమవారం విచారణ చేపట్టారు . మండల తహశీల్దార్ కార్యలయంలో వి ఆర్ ఎ గా విధులు నిర్వహిస్తున్న తట్టా శ్రీను తన పైఅధికారి తహశీల్దార్ తో గొడవపడుతున్న భోగాపురంకు చెందిన వ్యక్తులు తనను కూలం పేరుతో దూషించారని పోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో నర్సీపట్నం ఏఎస్ పి తుహిన్ సిన్హా సంఘటన స్థలాన్ని సందర్శించారు. బాధితునితో పాటు సాక్షులను విచారించారు. ఆయనతో పాటు యలమంచిలి సీఐ నారాయణ రావు, స్థానిక ఎస్ఐ జి.లక్ష్మణరావు ఉన్నారు.



## ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గాడి నాగమణి

కొయ్యూరు : ఆంధ్ర రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్‌గా గాడి నాగమణి నియమితులయ్యారు.

దీంతో ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.





దివంగత నేత, మాజీ కేంద్ర మంత్రి వర్యులు కింజరాపు ఎర్రన్నాయుడు 8వ వర్ధంతి సందర్భంగా నిమ్మడ స్వగ్రామంలో ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఘాట్ వద్ద ఆయన సతీమణి విజయకుమారి , పార్లమెంట్ సభ్యులు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి కింజరాపు రామ్మోహన్నాయుడు ,ఎమ్మెల్యే అదిరెడ్డి భవాని, కింజరాపు హరివరప్రసాద్, కింజరాపు ప్రభాకర్, మాజీ కూన రవికుమార్, నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బొగ్గు లక్ష్మణరావు, ఘనంగా నివాళులు అర్పించారు. మరియు కుటుంబ సభ్యులు అలాగే జిల్లాలో టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని ఘాట్ వద్ద నివాళులు అర్పించి కీర్తిశేషులు ఎర్రన్నాయుడు తో ఉన్న పాత సన్నిహిత సంబంధాలు గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు.

# రైతుల నిరసనతో దిగివచ్చిన అధికార యంత్రాంగం

## పెదచెరువును పరిశీలించిన అదనపు జాయింట్ కలెక్టర్ గోవిందరావు



పరవాడ : ఇటీవల రామ్ కి కంపెనీ విడుదల చేసిన వ్యర్థ జలాలు పరవాడ ఊర చెరువు మరియు పెద్ద చెరువు లోకి చేరటంతో భారీ ఎత్తున మత్స్య సంపద మృతి చెందీన సంగతి అందరికీ తెలిసిందే..దీనిపై పెదచెరువు అయకట్టుదారుల సంఘం ప్రెసిడెంట్ పైలా రామచంద్రరావు అద్వర్యంలో రైతులు రిలే నిరసనదీక్షలు కూడా చేపట్టారు.పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ కూడా ఈచెరవును పరిశీలించారు.స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో పెద్ద చెరువు ఆయకట్టు దారులు రైతులు మరియు స్థానిక నాయకులు విశాఖ జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ శాఖ మినిస్టర్ కురసాల కన్నబాబు ను మరియు విశాఖ జిల్లాపర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ నుజిల్లా కలెక్టర్ వినయ్ చంద్ నుకలిసి చెరువు ఆయకట్టు దారు రైతులు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ గోవిందరావు సోమవారము పరవాడ పెదచెరవు మరియు ఊరచెరవులును పరిశీలించారు.రామ్కీ కంపెనీ విడుదల చేసిన వ్యర్థ జలాల వలన పెద్ద చెరువులో చేపలు భారీ ఎత్తున చనిపోవడంతో రామ్కీ కంపెనీ పై చర్యలు తీసుకోవాలనిఅలాగే తమకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని చెరువు ఆనుకుని ఉన్న పంట పొలాలు మొత్తం సర్వనాశనం అయ్యాయని తమకు తగిన న్యాయం చేయాలనీ జాయింట్ కలెక్టర్ గోవింద రావు కు మరో వినతిపత్రంఅందజేశారు .రామ్ కి కంపెనీపై చర్యలు తీసుకోకపోతే టెంట్ వేసుకుని దీక్ష చేస్తామని పెద్ద చెరువు ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షుడు పైల రాంచంద్రరావు అన్నారు . దీనిపై స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ గోవింద రావు చెరువు ఆయకట్టు దారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని రామ్కీ కంపెనీ పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అదికారులు స్దానిక తహశీల్దార్ బివిరాణి, వైసీపీ సిఇసీ సభ్యులు పైల శ్రీనువాసురావు ,వైసిపిజిల్లా ప్రధానకార్యదర్శి చుక్కరామునాయుడు, వైసిపి మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, పైల హరేష్, రెడ్డిశ్రీను, బండారు రామారావు, వెన్నల సన్యాశిరావు, బొద్దపు చిన్నారావు, పోతల అప్పల నాయుడు, సిఐటియు నాయకులు గనిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి దళితవాడను ప్రత్యేక పంచాయితీగా మార్చాలి



**- సబ్ ప్లాన్ నిధులును దళితుల అభివృద్ధికే ఖర్చు చేయాలి**

**- ఏఐఎం జిల్లా ఇన్ఛార్జ్ కె.రాజా**

దేవరాపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను దళితుల అభివృద్ధికి ఖర్చు చేయాలని అంబేద్కర్స్ ఇండియా మిషన్(ఏఐఎం) విశాఖ జిల్లా ఇన్చార్జి కె. రాజా అన్నారు. మండల కేంద్రం దేన్యూరా పల్లిలో ఆదివారం రాత్రి స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ రాజ్యాధికారం దిశగా దళితులు అడుగులు వేసినప్పుడే అంబేద్కర్ ఆశయం నెరవేరుతుంది అన్నారు. ప్రతి దళిత వాడను పంచాయతీగా మార్చి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో వాటిని అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం మండల అంబేద్కర్స్ ఇండియా మిషన్ ఆడక్ కమిటీ ఏర్పాటయింది. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ జి. టైటస్, అధ్యక్షులుగా కాటపల్లి అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా దువ్వాడ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా మచ్చ రామారావు, కంచిమల అప్పారావు, సహాయ కార్యదర్శులుగా సబ్బవరపు రాజబాబు, కాటపల్లి నాగభూషణం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉల్లి దేవుళ్ళు, కోశాధికారిగా కాటపల్లి అప్పారావు, మండల ఏ ఐ ఎం సలహాదారుగా మచ్చ వీర్రాజు, కార్యవర్గ సభ్యులుగా కె. సంతోష్, యమ్. అప్పారావు, యు.పరశురాం, మల్లేటి అర్జున్ , ఉల్లి శ్రీను మండల కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో చీడికాడ మండలం అధ్యక్షులు టీ నూకరాజు, పొట్టేలు అచ్చిబాబు, కంకడల సన్నిబాబు, కాటపల్లి అచ్చిబాబు, వేలుసూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా గవర జాతి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా

## చోడవరం గౌరీ సంఘం ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్



గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ ను సత్కరిస్తున్న చోడవరం గౌరీ సంఘం ప్రముఖులు



సమావేశంలో మాట్లాడుతున్న గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్

చోడవరం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకంతో రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ గా తనకు అవకాశం కల్పించడం చాలా ఆనందంగా ఉందని, గవర జాతీయుల పూర్తి సహాయ సహకారాలతో రాజకీయాలకు అతీతంగా గవర జాతి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గవర వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ అన్నారు. చోడవరం పట్టణంలోని మాధవ ఏసీ ఫంక్షన్ హాల్ లో సోమవారం సాయంత్రం చోడవరం గౌరీ సేవా సంఘం తరఫున ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోని, ఇతర ప్రాంతాల్లో గవర జాతీయుల ఉన్నప్పటికీ అధికశాతం విశాఖ ప్రాంతం లోనే ఉన్నారన్నారు. గవర జాతీయుల్లో చాలామంది వెనుకబడిన వారు ఉన్నారని కార్పొరేషన్ చైర్మన్ గా మన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి వాటిని పరిష్కరించేందుకు మీ అందరి సహాయ సహకారాలతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అంతకుముందు అలమండ గ్రామానికి చెందిన గవర వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దాడి జగన్ మాట్లాడుతూ గవర జాతి అందరూ ఒక తాటిపై ఉండి మన అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, కార్పొరేషన్ డైరెక్టర్ దాడి జగన్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరీ సంఘం నాయకులు కాండ్రేగుల డేవిడ్, ఆడారి జగన్నాధ రావు, శరగడం సిమ్మి నాయుడు, దాడి గంగరాజు, బొడ్డేడ సూర్యనారాయణ, దొడ్డి కృష్ణ సత్యనారాయణ, దొడ్డి కిషోర్, కాళ్ల అమ్మ తల్లి నాయుడు, శరగడం నాగేష్, ఆడారి జగన్, ఆడారి బుజ్జి, డీకే శ్రీను, ఆడారి సోమేశ్వర రావు వివిధ గ్రామాలకు చెందిన గౌరీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొనేదేముంది..? తినేదేముంది?



గోపాలపట్నం : ముఖ్యంగా మానవుని ఆహార నియమాలు అమోఘం. కూరగాయలు కొనుగొలు తనరోజువారీ దినచర్యలలో ఓ భాగమయిపోయింది. అలాంటిది ఈరోజు కాయగూరలు కొనాలంటే దిక్కులు చూసే పరిస్థితి.

కూరగాయలు ధరలు చుక్కలనంటుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో లేని విధంగా ఉన్నాయి. వంద రూపాయలు కి సంచి నిండే రోజులు పోయి కనీసం సంచి నిండాలంటే ఐదు వందలనోటు మనజోబులో ఉండాలి. ధినసరి కూలీలకు అది జరిగేపని కాదు.

అలాగే సామాన్య ప్రజలు...

అధికంగా వాడే బలవర్ధకమైన ఆహారం గుడ్లు అలాంటి గుడ్లు కూడా ఆరు రూపాయల ధర ఉంది. ఇలా ఉంటె ఇక ఏం కొంటాం ఏం తింటాం అంటూ సామాన్య ప్రజలు వాపోతున్నారు.

శ్రీశ్రీశ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న

## ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమార్తె లక్ష్మీ ప్రియాంక, శ్రావణ్ కుమార్ దంపతులు



భీమునిపట్నం : భీమిలి తగరపువలస రోడ్డు లో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు కుమార్తె డాక్టర్. లక్ష్మీ ప్రియాంక, శ్రావణ్ కుమార్ దంపతులను ఆలయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మరియు ఆలయం అర్చకులు దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం...

పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలోభీమిలి నియోజకవర్గం ఇంఛార్జ్ ముత్తంశెట్టి మహేష్, ఆలయ ధర్మకర్తలు కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, కలిగొట్ల భానోజీ రావు, కలిగొట్ల శ్రీనివాసరావు, వెంకట్రావులు పాల్గొన్నారు.

# ఊటనీటితో అవస్థలు

నాతవరం : కొండగెడ్డ ఊటనీరు వల్ల తాగునీరు కలుషితం అవుతుందని వైబి. అగ్రహారం గ్రామస్థులు వాపోతున్నారు. ఈ గ్రామం చుట్టూ ఉన్న గెడ్డ నిత్యం ప్రవహిస్తుంది. గత ప్రభుత్వ హయాంలో నీరు-చెట్టు పథకంలో గ్రామాన్ని ఆనుకొని ఉన్న చెరువులో పనులు చేపట్టారు.

చెరువు నిండినప్పుడు వరద నీరు పోయేందుకు పొర్లుకట్టు నిర్మించలేదు. ఈ పరిస్థితుల్లో వర్షాలు అధికంగా కురిసినప్పుడు చెరువులో నీరంతా గ్రామంలోకి వచ్చేస్తోంది. ఈ ఏడాది వర్షాలు అధికంగా కురవడంతో గెడ్డ, చెరువు నీరు, గ్రామంలోకి వచ్చేస్తున్నాయి. తాగునీటి బావిని కలుషితం చేస్తున్నాయి. మంచినీటి పథకానికి ఇదే సమస్య. దీని వల్ల గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు.

# రేవళ్ల గ్రామంలో కరోనా పరీక్షలు



కరోనా పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు మండలం రేవళ్ల గ్రామంలో సోమవారం కరోనా పరీక్షలు నిర్వహించారు. సుమారు 175 మందికి పరీక్షలు చేయగా ఎవరికి పాజిటివ్ నిర్ధారణ కాలేదని డాక్టర్ సంపత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో

# సమస్యలపై కమిషనర్ కు వినతిపత్రం



భీమునిపట్నం : భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు లయన్ డాక్టర్ సత్తరవు వాయు నందనరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ గోవిందరావు ని కలిసి వినతి పత్రం సమర్పించారు. భీమునిపట్నం డైట్ హాస్టల్ ఎదురుగా ఉన్నటువంటి హిందువు స్మశాన వాటికలో ఎటువంటి సౌకర్యాలు లేనందువలన ఆ సౌకర్యాలు అన్నీ కూడా కల్పించాలని, స్మశానవాటికలో తుప్పలు, పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రపరచాలని, బోర్ వెల్ ఏర్పాటు చేయాలని, ఎండ, వానల నుండి రక్షణగా షెల్టర్ ఏర్పాటు చేయాలని, పశువులు లోపలకి వెళ్లకుండా గేట్ ఏర్పాటు చేయాలని, మృతుల వివరాలు నమోదుకు జీవిఎంసీ సిబ్బందిని, స్మశానవాటిక బోర్డు ఏర్పాటు చేసి సంబంధిత జీవిఎంసీ అధికారులు, సిబ్బంది వివరాలు తెలియపర్చాలనీ తదితర అంశాలపై వినతి పత్రం, అందజేశారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి 3 వార్డు నాయకులు పళ్ళ భరత్ కుమార్, కంటుభుక్త శ్రీనివాస్, సంపతిరావు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హరేకృష్ణ మూవ్ మెంట్ దీపోత్సవము-2020 (దామోదరమాసం)



విశాఖపట్నం: ఈ సంవత్సరము దామోదర కార్తీక మాసము అక్టోబర్ 31 నుంచి ప్రారంభమై నవంబరు 30 న ముగుస్తుంది. హరేకృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తూ భక్తులందరికి కార్తీక వ్రతాన్ని అవలంబించే అవకాశాన్నిస్తోంది.

ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు సీతమ్మ దార లోని ఎన్.ఆర్.ఐ. హాస్పటల్ వెనుక గల శ్రీ శ్రీ నిటాయి గౌరంగా మందిరములో నెయ్యి దీపారాధన మరియు ఆత్మకు హత్తుకునే రీతిలో సంగీత వాయిద్యాలతో శ్రీ దామోదరష్టకము భజన కార్యక్రమము ఉంటుంది. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని భగవంతుని భక్తి పారవశ్యములో ఆనందించగలరని ఆశిస్తున్నాము. నితాయ గౌరంగా మందిరములో దీపోత్సవం కార్యక్రమ వివరాలు

సాయంతరం 6.30 గంటలకు సంకీర్తన

సాయంత్రం 7.30 నిముషములకు దామోదర అష్టకం

సాయంత్రం 7.45 గంటలకు నెయ్యి దీపారాధన

సాయంత్రం 8.00 నిముషములకు ప్రసాద వితరణ

భక్తులు ఈ అవకాశమును ఉపయోగించుకొనగలరని శ్రీ నిష్కించిన భక్త దాస ప్రెసిడెంట్ హరే కృష్ణ మూవ్మెంట్ ఈ ప్రకటన ద్వారా తెలిపినారు .

**కార్తీక మాసములో శ్రీకృష్ణభగవానుని ఆరాధన:**

వైదిక చంద్ర మానములో కార్తీక మాసము అత్య0త పవిత్రమైనది. సాధారణ0గా ఆ0గ్లకాలమాన ప్రకార0 అక్టోబర్ లేదా నవ0బర్ మాసాలలో కార్తీక మాస0 వస్తు0ది.

శ్రీ కృష్ణుడు ఈ విధ0గా చెప్పెను "అన్ని మొక్కలలో పవిత్ర తులసి మొక్క అ0టే నాకు చాలా ప్రియమైనది. అన్ని నెలల్లో కార్తీక మాసము ప్రియమైనది, తీర్థ స్థలాల్లో ద్వారకా మిక్కిలి ప్రియమైనది, మరియు అన్ని రోజులలో ఏకాదశి మిక్కిలి ప్రియమైనది" (పద్మపురాణము, ఉత్తరకా0డ 112.3)

ఏవిధ0గా అన్ని యుగాలలో సత్యయుగము ఉన్నతమైనదో, శాస్త్రాలన్ని0ట వేదాలు ఉత్తమమైనవో, నదులన్ని0ట గంగానది ఉత్తమమైనదో, అదేవిధ0గా మాసాలన్ని0టిలో కార్తీక మాసము ఉత్తమమైనది మరియు శ్రీ కృష్ణునికి ప్రీతికరమైనది. (స్కంధ పురాణము)

అన్ని పుణ్యనదులలో స్నానము చేయుట మరియు స0పదను దానము చేయుట వల్ల వచ్చే ఫలము క0టే కార్తీక వ్రతము చేయుట వల్ల కలిగే ఫలితము కోటి రెట్లు ఎక్కువ.

కార్తీక మాసానికి మరో పేరు దామోదరమాస0. దామోదర అనునది శ్రీకృష్ణుని మరొక నామము. దామ అ0టే తాడు, మరియు ఉదర అ0టే పొట్ట. 5000 స0వత్సరాల క్రిత0 అల్లరి చేస్తూ, వెన్నను దొ0గిలి0చి కోతులకు ప0చి పెడుతున్న బాలకృష్ణుడిని శిక్షించ తలచి యశోద మాత అతనిని ఒక చెక్కరోలుకి కట్టివేస్తు0ది. ఈ కట్టి వేసే లీలకు గొప్ప ప్రాధాన్యత ఉ0ది. దేవాది దేవుడైన శ్రీకృష్ణుడిని సాధువులు మరియు సమస్త దేవతలు గొప్ప భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. గొప్ప యోగులు, సాధువులు కొన్ని వేల స0వత్సరాల కఠినమైన తపస్సు చేసినప్పటికి ఆయన దర్శన భాగ్య0 కలగదు. కాని అదే భగవ0తుడు యశోదమాత ప్రేమకు లొ0గిపోయి తనకు తానుగా తాడుతో కట్టి పడవేయటానికి అ0గీకరిస్తాడు. ఈ విధ0గా తనను ఆకట్టుకోవాల0టే కేవల0 భక్తితో తప్ప జ్ఞానం మరియు తపస్యల వలన కుదరదని శ్రీకృష్ణుడు నిరూపి0చెను. ఈ (వృత్తాంతము) లీల కార్తీక మాసములో జరిగినది. దీనిని పురస్కరించుకొని శ్రీకృష్ణుని భక్తులు దామోదర లేక కార్తీక వ్రతాన్ని ఆచరించి శుద్ధమైన కృష్ణ ప్రేమను కోరుకుంటారు.

**ఈ వ్రతము నియమాలు:**

ప్రతి రోజు శ్రీకృష్ణుని ఆలయాన్ని సందర్శించాలి.

ప్రతి రోజు శ్రీకృష్ణునికి నెయ్యి దీపం అర్పించాలి.

శ్రీ కృష్ణద్వైపాయన వ్యాసమహర్షి రచించిన పద్మ పురాణము లోని దామోదర అష్టకాన్ని ప్రతి రోజు పాడాలి. దానము చేయుట. తులసి దేవికి పూజ చేయుట మొదలైనవి.

నెయ్యి దీపంతో శ్రీకృష్ణుని ఆరాధించుట కార్తీక మాసంలో అత్యంత ముఖ్యమైనది. శాస్త్రాలలో ఈ విధంగా చెప్పబడింది "అన్ని బహుమానాలలో, కృష్ణునికి నెయ్యి దీప బహుమానము కార్తీక మాసములో ఉత్తమమైనది. దీనికి సమానమైన బహుమానము మరొకటి లేదు."

"ఎవరైతే శ్రీహరి ఆలయంలో కార్తీక మాసంలో కొద్దిసేపైన దీపారాధన చేస్తారో అతను అనేక కల్పముల (ఒక కల్పము అనగా 1000 యుగాలు) పాప ఫలితము నుంచి విముక్తి పొందుతాడు. "


కార్తీక వ్రతాన్ని గురించి అన్ని పురాణాలలో విశిష్టంగా చెప్పబడింది.

ఈ వైభవాన్ని గుర్తించి భక్తులందరూ భగవంతుని సంతృప్తి కొరకు మరియు శాశ్వత శ్రేయస్సు ఆశిస్తూ కార్తీక వ్రతాన్ని ఘనంగా ఆచరిస్తారు. ఇదే నెలలో గోవర్ధన పూజ, రాసలీల, దీపావళి మొదలగు అనేక ప్రాశస్త్యమైన శ్రీ కృష్ణ లీలలు జరిగినవి.



# పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్




అనంతగిరి : అనంతగిరి మండలం అరకు వేలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కరించుకోవాలని గిరిజన ప్రాంత ప్రజలపై గిరిజన ప్రాంతం పై అభివృద్ధిపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళ వలసిన బాధ్యత తెలుగుదేశం పార్టీ నాయకుల దేనని కొత్తగా ఒక ఇల్లు కూడా మంజూరు చేయలేదని పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాల్లో కొత్తగా అభివృద్ధి ఏమి జరగటం లేదని రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు స్కూల్లో ఐటీడీఏ ద్వారా చదువుతున్న ఆదివాసి విద్యార్థుల ఫీజులను నిలుపుదల చేస్తూ ఈ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకుని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఐటీడీఏ ద్వారా చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల ఫీజులు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అమ్మ ఒడి పేరుతో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో చదువుతున్న విద్యార్థుల ఫీజులను ప్రభుత్వం చెల్లించకపోతే తల్లితండ్రులు అనేక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదముందని ప్రభుత్వాలే అన్ని రకాల ఫీజులు చెల్లిస్తాం అంటూ సీట్లు ఇచ్చి ఇప్పుడు ఫీజులను నిలుపుదల చేయడం దుర్మార్గమని ప్రభుత్వం వెంటనే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఐటీడీఏ ద్వారా చదువుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఫీజులు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం విద్యార్థుల ఫీజులను చెల్లించి విద్యార్థుల చదువును బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో కొనసాగించే విధంగా ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాలని విశాఖ ఏజెన్సీలో 12 ఉత్తమ పాఠశాలలో 3426 మంది ఆదివాసి విద్యార్థిని విద్యార్థులు చదువుతున్నారని వీరందరిని ప్రభుత్వం కొనసాగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు అంతకుముందు భారీ ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో ఆఫీస్ లో హౌసింగ్ పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అబ్రహాము దొన్ను దొర, లక్ష్మి అప్పాలు, బుజ్జి బాబు, అప్పారావు, సుబ్బారావు పాండురంగ స్వామి కొండయ్య, శెట్టి లక్ష్మణుడు బాకూరు వెంకటరమణ జోగులు శ్యాము చిన్ని అమ్మన్న, బాబు రావు, పార్టీ ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'ఆశా'లను సచివాలయాలకు అప్పజెప్పే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి

## గాంధీ విగ్రహం వద్ద భారీ ఆందోళన, కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ, ముట్టడి, అరెస్టులు




విశాఖపట్నం : ఆశా కార్యకర్తలు తమ సమస్యలపై విశాఖలో కదంతొక్కారు. జివిఎంసీ గాంధీవిగ్రహం వద్ద మొదట ధర్నాకు దిగి, అనంతరం కలెక్టరేట్ వరకు సుమారు వేయి మందివరకు భారీ ప్రదర్శన నిర్వహించి, కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించగా యూనియన్ నాయకులను, ఆశాలను పోలీసులు అక్రమ అరెస్టులకు పూనుకున్నారు. 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో పి.మణి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వరలక్ష్మి, వి.సత్యవతి, నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.పద్మ, వి.మేరీ, సిఐటియు నాయకులు వి.వి.శ్రీనివాసరావులు నాయకత్వం వహించారు. దీనికి ముందు ధర్నాను ఉద్దేశించి నాయకులు ప్రసంగించారు. వైద్య,ఆరోగ్యశాఖలో కేంద్ర ప్రభుత్వ స్కీంలో పనిచేస్తున్న "ఆశ" కార్యకర్తలను సచివాలయ శాఖకు అప్పగించటాన్ని ఆశాలందరం వ్యతిరేకిస్తున్నాం. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఆశా వర్కర్ల సమస్యలు విధులు, విధానాలు నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎమ్) పరిధిలో ఉంటాయి. కాని రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు భిన్నంగా సచివాయాలకు కేటాయించడం అంటే ఎదురింట్లో తిని ప్రక్క ఇంట్లో పనిచేయమన్నట్లు ఉన్నది. పిహెచ్‌సి సిబ్బంది, సచివాలయం ఏఎన్ఎమ్ పొంతనలేకుండా వర్క్ చెప్పడం, జనాభా 2,500నుండి 8 వేలవరకు పెరగటం, స్థానిక జనాభా పరిధిలో పని కేటాయింపు జరగక పోవటం, రోజంతా సచివాలయాలవద్ద విధిగా ఉండాలని ఆదేశించడం ఉదయం, సాయంత్రం సచివాలయాల్లో సంతకాలు చేయమని చెప్పడం, అధికారుల బెదిరింపులు ఆశా వర్కర్స్‌ను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నాయి. ఇప్పటి వరకు పిహెచ్‌సి, సిహెచ్‌సిలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ నుండి పనిచేస్తున్న ఆశాలను సచివాలయంకు అప్పజెప్పడం, పనంతా ఆరోగ్య కేంద్రాల ద్వారా జరగడం, ఫీల్డ్ వర్క్‌లో ఉండడం వల్ల అదనంగా సచివాలయాలకు బదలాయించడం ఆశలకు తీవ్ర పని ఒత్తిడి ఏర్పడుతుంది. 60 ఏళ్లు వచ్చే వరకు ప్రభుత్వం చెప్పిన అన్ని సేవలను చేసిన ఆశా వర్కర్స్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించకుండానే విధుల నుండి నిర్లక్ష్యంగా ప్రభుత్వం తొలగిస్తోంది. ఆశా వర్కర్స్ 14 సం॥లుగా పని చేస్తున్నప్పటికీ పనికి గ్యారంటీ లేదు. ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే పట్టించుకునే వారే లేరు. పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాదబీమా, గ్రాట్యూటీ, పనిగంటలు, శెలవులు లాంటి ప్రభుత్వ సౌకర్యాలు అమలు కావటంలేదు. కానీ ఆశా వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులు వలె 60 ఏళ్లకు రిటైర్మెంట్ ఇస్తున్న ప్రభుత్వం ఎటువంటి బెనిఫిట్స్ కల్పించకుండా చేయటం ఆశాలకు అన్యాయం చేయటమే! ఆశా వర్కర్స్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించడం, వారి కుటుంబంలో ఒకరిని ఆశాగా నియమించడం గానీ చేయాలని కోరుతున్నాం. ఆశాలకు రూ.10 వేలు గౌరవ వేతనం ప్రభుత్వం చెల్లిస్తుందనే పేరుతో అర్హులైన ఆశా వర్కర్స్‌కు సంక్షేమ పథకా లను వర్తింప చేయకపోవడం మహిళలు, వితంతు, ఒంటరి మహిళలు ఎక్కువగా ఉన్న ఆశాలకు ప్రభుత్వం ద్రోహం చేయడమే. ఏళ్ళ తరబడి జీతభత్యాలు లేకుండా పనిచేసిన ఆశాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం దుర్మార్గం.



## దిశ చట్టాన్ని కేంద్రం తక్షణమే ఆమోదించాలి

### -రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్యపర్సన్ వాసిరెడ్డి పద్మ



గాజువాక: మహిళల రక్షణకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్యపర్సన్ వాసిరెడ్డి పద్మ డిమాండ్ చేసారు. ప్రేమోన్మాది అఖిల్ సాయి హత్యచేసిన వరలక్ష్మీ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ దిశ చట్టం అత్యంత మహిళలకు రక్షణ కల్పించే చట్టమని అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే దిశ చట్టాన్ని తక్షణమే కేంద్రం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్నికోరారు. దిశ చట్టం అమలు అయితే మహిళలకు రక్షణగా నిలుస్తుందని ఇలాంటి సంఘటనలు పునారావృతం కావని అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. అన్ని విధాలుగా న్యాయం చేస్తుందని అన్నారు. మహిళలు ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, దిశ ఆప్‌ను అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## జివియంసి అదనపు కమిషనర్ ఇ-స్పందన నిర్వహణ



విశాఖపట్నం : పట్టణ పరిధిలో కరోనా వైరస్ వ్యాప్తి చెందుతుండడం వలన ప్రజల వద్ద నుండి విన్నపములు నేరుగా స్వీకరించేందుకు అవకాశము ఉండుటలేదు. కావున, దీన్ని

దృష్టిలో పెట్టుకొని అంతర్జాల సహాయముతో ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల వద్ద నుండి విన్నపములు సోమవారం ఇ-స్పందన కార్యక్రమంలో జి.వి.ఎం.సి. అదనపు కమిషనర్ ఆశాజ్యోతి స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ఫిర్యాదులపై వివరణ ఇస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అదనపు కమిషనర్ తెలిపారు.

ఈ స్పందన కార్యక్రమంలో పట్టణ పరిధిలో పలు ప్రాంతాల నుండి మొత్తము 18 ఫిర్యాదులు రాగా, దీనిలో 02 ఎలక్ట్రికల్ విభాగానికి, 04 ప్రజారోగ్య విభాగానికి, 03 ఇంజినీరింగ్ పబ్లిక్ వర్క్స్ విభాగానికి, 01 ఇంజినీరింగ్ ప్రాజెక్ట్స్ విభాగానికి, 02 ఇంజినీరింగ్ యు.జి.డి. విభాగానికి, 05 పట్టణ ప్రణాళికా విభాగానికి, 01 నీటి సరఫరా విభాగానికి చెందినవి. తదుపరి, కమిషనర్ వారి ఆదేశాల ప్రకారం వీటిపై తగుచర్యలు తీసుకునే నిమిత్తం సంబందిత ప్రధాన విభాగపు అధికారులు జోనల్ స్థాయి అధికారులకు పంపడమైనది.

ఈ ఇ-స్పందన కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు ఎం.వెంకటేశ్వరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వై. మంగపతి రావు, డి.సి(ఆర్) ఫణిరాం, జాయింట్ డైరెక్టర్(అమృత్) విజయ భారతి, ఎఫ్.ఏ.బీఏ.ఓ. మల్లికాంబ, అసిస్టెంట్ డైరెక్టర్(ఉద్యాన శాఖ) ఎం. దామోదర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13 నుండి ద డివైన్-7801 బ్రహ్మ వజ్ర కమలం వేలం

విశాఖపట్నం: హైదరాబాద్ నగరానికి చెందిన డైమండ్ స్టోర్ బై చందుభాయ్ యజమాని కొట్టి శ్రీకాంత్ ఈ ఏడాది సెప్టెంబర్ లో ఓ ఉంగరంలో అత్యధిక వజ్రాలను పొదిగినందుకు నూతన గిన్నీస్ వరల్డ్ రికార్డును సృష్టించారు. ఈ ఉంగరంలో మొత్తంమ్మీద 7801 సహజమైన వజ్రాలను పొదిగారు. ఈ ఉంగరాన్ని ఆన్‌లైన్‌లో నవంబర్ 13 నుంచి నవంబర్ 22 వరకూ వేలం వేయనున్నారు. ఈ వేలంలో పాల్గొని బిడ్డింగ్ వేయాలనుకునే వారి కోసం రిజిస్ట్రేషన్లు ఈ నెల రెండో తేదీన ప్రారంభం కానున్నాయి. ఈ ఉంగరం రిజర్వ్ ధర రూ.78,01,000 రూపాయలుగా బిడ్డర్ల కోసం నిర్ణయించారు. ఈ ఉంగరం సృష్టికర్త కొట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ వేలం ద్వారా వచ్చిన మొత్తాలలో 10శాతంను పీఎం కేర్స్ ఫండ్‌కు విరాళంగా అందించనున్నాం' అని అన్నారు.

## విజయభాను వార్తకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి రామస్వామి

**మంచినీటి సమస్య పరిష్కరించిన పంచాయతీ కార్యదర్శి రామస్వామి**



అనంతగిరి : అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ తట్టవలస గ్రామంలో ఈనెల 28వ తారీఖున లివిజయ భానులి పత్రిక లో మంచి నీటి సమస్య పై వార్త ప్రసారం చేయడం జరిగింది అయితే వార్త కు స్పందించి పంచాయతీ కార్యదర్శి రామస్వామి వెంటనే మంచినీటి కుళాయిలు మరమ్మతులు చేయించారు. గ్రామ ప్రజలు విజయ భాను పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### విశాఖ పోర్ట్‌ట్రస్ట్‌లో ముగిసిన

# విజిలెన్స్ వారోత్సవాలు



విశాఖపట్నం : విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లు పోర్ట్ సాంబ మూర్తి ఆడిటోరియం లో సంయుక్తంగా సోమవారం నిర్వహిం చాయి. విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ కె రామమోహనరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనా గౌరవ అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్, డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ముఖ్య విజిలెన్స్ అధికారి ప్రదీప్ కుమార్ తన స్వాగతోపన్యాసంలో మాట్లాడుతూ...విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన పలు కార్యక్రమాలను గురించి ప్రస్తావించారు. గత నెల 25వ తేదీన ప్రారంభమైన వారోత్సవాలను కోవిడ్ నిబంధనలు పాటిస్తూ నిర్వహించినట్లు వెల్లడించారు. పారదర్శకత, జవాబుదారితనం పెంపొందించేందుకు రూపొందించిన నియమాలను, నిర్ధారిత అనుసరణ ప్రమాణాలను పాటించాలని సూచించారు. ముఖ్యఅతిథి విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ కె రామ్మోహన్ రావు మాట్లాడుతూ విజిలెన్స్ విభాగం యొక్క పని ఒత్తిడి తగ్గాలి అంటే అందరూ నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. అనవసరమైన ఫిర్యాదులు చేయడం కూడా తగ్గించాలని ఆయన కోరారు. గౌరవ అతిథి జీవీఎంసీ కమిషనర్ సృజనా మాట్లాడుతూ జవాబుదారీతనం పారదర్శకత లకు పెద్దపీట వేయడం ద్వారా లబ్ధిదారులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా ఫలాలు అందుతాయని అన్నారు. ప్రజలకు వ్యవస్థలు జవాబుదారీగా ఉండాలని తద్వారా దేశ ప్రయోజనాలు, సంస్థ ప్రయోజనాలు నెరవేరుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో పోర్ట్ ,మరియు డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విభాగాల అధిపతులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాజన్న రాజ్యంలో బీసీలకు అగ్రస్థానం

### ఆంధ్రాలో బడుగు బలహీన వర్గాల ఆరాధ్యుడు వైయస్.జగన్

### విశాఖ దక్షిణంలో బీసీల సన్మాన సంబరాలు




విశాఖ సిటీ: దివంగత మహానేత వైయస్ రాజశేఖర్రెడ్డి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజన్న రాజ్యంలో బీసీలకు అగ్ర స్థానాన్ని కల్పించాలని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమీపంలో అంకోస్సా ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గంలోని బీసీ డైరెక్టర్స్ గా ఎన్నికైన వారికి సన్మాన సభ నిర్వహించారు.

మన ఆంధ్రుల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల ఆరాధ్య నాయకులు మన సీఎం జగన్మోహన్ రెడ్డి విశాఖ దక్షిణానికి ఒక మత్స్యకారుల చైర్మన్, 6గురు డైరెక్టర్స్ నియమించినందుకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగ్గా ఎమ్మెల్యేఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రధాత డా. బి.ఆర్.అంబేద్కర్ వారి ఆశయాలను నెరవేర్చేంచేందుకు దేశంలో ఏ నాయకుడు చేయలేని విధంగా బడుగు బలహీన వర్గాలను గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా 56 బీసి కార్పోరేషన్ల చైర్మన్లను 672 మంది డైరెక్టర్లను ప్రకటించి ఇందులో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించి దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో బీసీలకు పెద్దపీట వేసి ఇది బీసీల ప్రభుత్వమని బీసీ లు బ్యాక్ వార్డ్ కాదు...బ్యాక్ బోన్ అని తెలియజేసారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని సన్మాన గ్రహీతలను పుష్పగుచ్ఛలతో, మెమొంటాలతో, షాలువలతో ఘనంగా సన్మానించారు.

సబీరా బేగం. (షేక్ కార్పొరేషన్ డైరెక్టర్),
కనకల ఈశ్వర్. (నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్),
సనపల రవీంద్ర భరత్. (కళింగ కార్పొరేషన్ డైరెక్టర్),
బత్తిన పుష్ప లత. (యాత కార్పొరేషన్ డైరెక్టర్),
సకలాబక్తుల ప్రసాద్ రావు. (కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్),
రొట్టా మోహన్ బాబు. (మేధర కార్పొరేషన్ డైరెక్టర్),

ఈ కార్యక్రమంలో అన్ని వార్డులు నాయకులు “డప్పుల వూరెగింపు ” తో హెలీ పండగ మాదిరి పెద్ద ఎత్తున ర్యాలీ గా తమ తమ వార్డ్ నుండి సన్మాన స్థలం అంకోశ ఫంక్షన్ హాల్ కు చేరారు. ఈ ప్రోగ్రాం నకు సుమారుగా 900 పైగా వచ్చిన నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్, సిటీ మహిళా ప్రెసిడెంట్ గరికిన గౌరి, సన్మాన గ్రహీతలు మరియు వారి కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, కార్పొరేటర్ అభ్యర్థులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని భోజనాలు చేసి ఆనందం వ్యక్తం చేశారు.

## కోవిడ్ నిబంధనలు ఉల్లంఘించే స్కూలు బస్సులు, ఆటోలు పై చర్యలు



విశాఖపట్నం : విద్యా సంస్థల బస్సులు, విద్యార్థులను చేరవేసే ఆటోలు మరియు ఇతర వాహనములను కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా నడపాలని తెలియజేయడమైనది. నవంబర్ 2 నుండి విద్యా సంస్థలు ప్రారంభమైనందున, స్కూలు బస్సులు మరియు ఆటోల పై ప్రత్యేక బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలు ప్రధాన కూడళ్ళు అయిన ఆనందపురం, మద్దిలపాలెం, ఇసుకతోట, యండాడ, ఎన్.ఏ.డి. నర్సీపట్నం తదితర ప్రాంతాలలో చేయడం జరిగింది. ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతాయని, మాస్కు ధరిస్తేనే వాహనాలలో అనుమతించాలని, చేతులను శుభ్రం చేసుకోవడం, భౌతిక దూరం పాటించాలని, విద్యార్థులను చేరవేసే వాహనాలను ప్రతి రోజు ఉదయం మరియు సాయంత్రం సోడియం హైపో క్లోరైట్ ద్రావకంతో సానిటైజీ (శుద్ధి) చేయాలనీ తెలియజేయడమైనది. కోవిడ్ నిబంధనలను పాటించనివారి పై

మోటారు వాహన చట్టం క్రింద మరియు కోవిడ్ నిబంధనలను ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని, అందరూ స్కూలు బస్సులు మరియు ఆటోల ఓనర్ కం డ్రైవర్లు గమనించమని తెలియజేయడమైంది. కావున అందరూ కోవిడ్ నిబంధనలను పాటించాలని ఉప రవాణా కమీషనర్ తెలియజేశారు.

# పాఠశాలల్లో కోవిడ్ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం: సోమవారం నుండి ప్రారంభమైన పాఠశాలలు కళాశాలలో ప్రభుత్వం జారీ చేసిన కోవిడ్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టరు వి వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక్కసారిగా పాఠశాలలో ప్రవేశిస్తున్నందున వారిని క్రమశిక్షణలో ఉంచాలని సామాజిక దూరాన్ని పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలకు వచ్చిన ప్రతి విద్యార్థిని పరీక్ష చేయాలన్నారు. మాస్కులు ధరించడం చేతులు శుభ్రపరచుకోవడం పై వారికి కచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు. పాఠశాల గదులను బస్సులను క్షుణ్ణంగా శానిటేషన్ చేయించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం విషయంలో కూడా కచ్చితమైన నిబంధనలు పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ విషయంలో రాజీ పడకూడదు అన్నారు. ప్రతిరోజూ వెయ్యి మంది విద్యార్థులకు కరోనా పరీక్షలు నిర్వహించాలని, పీహెచ్ సి పరిధిలో కనీసం వంద పరీక్షలు జరగాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు.

ముఖ్యంగా ఇంటర్ మీడియట్ విద్యార్థినీ విద్యార్థుల విషయంలో క్రమశిక్షణ లో కఠినంగా ఉండాలని, ఎక్కువ ఉత్సాహంగా ఉంటారు కాబట్టి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో వివిధ పాఠశాలలు కళాశాలల్లో విద్యార్థుల హాజరు ని గూర్చిన నివేదికలు ప్రతిరోజూ సమర్పించాలన్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా

ఉన్నా కోవిడ్ వ్యాపించే ప్రమాదం ఉందని గ్రహించాలని ఇదే విషయం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు కళాశాలల్లో ప్రతిరోజు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి అరుణ్ బాబు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఎస్ వెంకటేశ్వర్, డి.ఎం హెచ్.ఒ. పి.ఎస్. సూర్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి బి.లింగేశ్వర రెడ్డి, ఉప రవాణా కమిషనర్ జి.సి. రాజరత్నం, ఆర్. ఐ.ఓ. బి సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ డి డి డి.వి. రమణ మూర్తి గిరిజన సంక్షేమశాఖ డిడి విజయలక్ష్మి, డిప్యూటీ డిఇఓ నాగమణి, డైట్ ప్రిన్సిపాల్ జ్యోతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సేవలు విస్తృతపరచండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టరు జి.సృజన



విశాఖపట్నం : జివిఎంసి పరిధిలో చట్టివాని పాలెం 60వ వార్డు సచివాలయాన్ని ఆకస్మిత తనిఖీ చేసిన జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన. సోమవారం, ఆమె గాజువాక చట్టివానిపాలెం గ్రామంలోని సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల జాబితాను పరిశీలించారు. సచివాలయ కార్యదర్శులు జాబు చార్టు పరంగా వారు నిర్వహించే విధులను గురుంచి అడిగి తెలుసుకున్నారు. వారు పనిచేసే పనిని పరిశీలించే నిమిత్తం వారి హాజరు, మూమెంట్ రిజిస్టర్, డైరీ మొదలైనవి పరిశీలించి, ప్రజలకు అందుబాటులో ఉంచాలని వారి సేవలు ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉండాలని కార్యదర్శులను ఆదేశించారు. సచివాలయ పరిధిలో ఎన్ని ఇళ్ళు ఉన్నాయి. వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు పెట్టుకున్న ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

అనంతరం, శ్రీహరిపురం లోని గుల్లలపాలెం పార్కు నందు స్విమ్మింగ్ పూల్ ప్రతిపాదనలను పరిశీలించారు మరియు ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలోని పెవిలియన్ మరమ్మత్తు పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీరు రాజా రావు, అయిదవ జోనల్ కమిషనర్ శ్రీధర్, కార్యనిర్వాహక ఇంజినీర్లు వేణుగోపాల్, మెహెర్ బాబా, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు ప్రసాద బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## స్కూల్స్ రీ ఓపెన్.. తొలి రోజు 80శాతం హాజరు

### - విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సరేష్

తాడేపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సరేష్ పేర్కొన్నారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాఠశాలలు, కళాశాలలకు వస్తున్నారన్నారు. ఈ మేరకు సోమవారం సాక్షి టీవీతో మంత్రి మాట్లాడారు. మొదటి రోజు దాదాపు 80 శాతం హాజరు ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటికే చాలా పాఠశాలలు ‘నాడు-నేడు’ కార్యక్రమం కింద అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు జగనన్న విద్య కానుక ఇచ్చామని, అన్ని వసతులు వారికి అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థుల్లో కోవిడ్ పట్ల అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కోవిడ్ నేపథ్యంలో అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకున్నాం. ప్రైవేట్ విద్యా సంస్థలు 70 శాతం ఫీజు మాత్రమే వసూలు చేయాలని అదేశించాం. ఇది న్యాయమైన నిర్ణయం. దాదాపు అయిదారు నెలలు స్కూల్స్ నడవలేదు. అలాంటప్పుడు పూర్తి ఫీజు ఎలా వసూలు చేస్తారు.

వాళ్ళకి టీచర్లు, సిబ్బంది జీతాలు ఉంటాయి కాబట్టి అన్ని ఆలోచించి 70 శాతం ఫీజు నిర్ణయించాం. ఏ ఒక్కరూ అంతకు మించి వసూలు చేయవద్దు. అలా చేస్తున్నట్లు పిర్యాదు వస్తే చర్యలు తప్పవు. ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో నిబంధనల మేరకు వసతులు తప్పనిసరిగా ఉండాలి. ఆయా సంస్థల్లో వసతులపై ఆకస్మిక తనికీలు చేస్తున్నాం’. అని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

## క్రికెట్‌కు షేన్ వాట్సన్ గుడ్‌బై!



దుబాయ్: చెన్నై సూపర్ కింగ్స్ ఓపెనర్, ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ షేన్ వాట్సన్(39) ఫ్రాంఛైజీ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఆదివారం కింగ్స్ ఎలెవన్ పంజాబ్‌తో మ్యాచ్‌లో చెన్నై గెలిచిన అనంతరం వాట్సన్ ఈ నిర్ణయం తీసుకున్నాడు. చెన్నై సహచర ఆటగాళ్లతో మాట్లాడుతూ..అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి రిటైర్ అవుతానని చెప్పాడు.

‘చివరి మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్న విషయాన్ని చెబుతూనే భావోద్వేగానికి లోనయ్యాడు. ఫ్రాంఛైజీ తరఫున ఆడటాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నానని’ వాట్సన్ చెప్పినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## వ్యంగ్య పోస్టుపై అభిమానుల ఫైర్!

హైదరాబాద్ : ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పూసర్ల వెంకట సింధు ఆటకు రిటైర్‌మెంట్ ప్రకటించానంటూ వ్యంగ్య పోస్టు చేసి అభిమానులను ఒకింత షాక్‌కు గురి చేశారు. సోమవారం ట్విటర్ వేదికగా.. ‘నేను రిటైర్ అయ్యాను. డెన్మార్క్ ఓపెన్ నా చివరి ఆట’ అని పేర్కొన్నారు. అనంతరం చేసిన ఓ సుదీర్ఘ ప్రకటనలో ‘కరోనా మహమ్మారి నాకు కనువిప్పుగా మారింది. నా ప్రత్యర్థితో పోరాడటానికి కఠోరమైన శిక్షణ తీసుకునేదాన్ని. చివరి వరకు పోరాడేదాన్ని. ఇంతకు ముందు చేశాను, ఇకపై కూడా చేయగలను. కానీ, కంటికి కనిపించని వైరస్‌ను ఎలా ఓడించగలను.

నెలలు గడుస్తున్నాయి. బయటకు వెళ్లాలనుకునే ప్రతీసారి ఆలోచిస్తున్నాము. విశ్రాంతి లేని ఆటకు స్వస్తి పలకాలని నిశ్చయించుకున్నాను. నెగిటివిటీ, భయం, అనిశ్చితి నుంచి రిటైర్ అవ్వబోతున్నాను. ప్రతీరోజు సోషల్ మీడియాలో చదువుతున్న కథనాలను నన్ను నేను ప్రశ్నించుకునేలా చేశాయి. మనం మరింత సంసిద్ధంగా ఉండాలి. కలిసికట్టుగా వైరస్‌ను ఓడించాలి. మనం ఇప్పుడు తీసుకునే నిర్ణయం మన, మన భావితరాల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. వారిని ఓడిపోనివ్వకుండా చూడాలి’



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com